
# రాగమాలిని

## ఇచ్ఛాపురపు జగన్నాథరావు



చేతిలోని ప్లాస్టిక్ బుట్టలో పళ్లరసంతో పాటు బ్రెడ్, జామ్, పూజచేసిన పువ్వులు కూడా పెట్టుకుని, అద్దంలో ఒక్కసారి చూసుకుంది మాలిని. బొట్టు మరొకసారి సరిచేసుకుని బయలుదేరింది. పక్కనే నిలబడ్డ పార్వతి ఆమె చేతిలోని బుట్ట అందుకోబోయింది. కాని, మాలిని చిరునవ్వుతో ఆమెని వారించి, "ఇల్లు జాగ్రత్త! నేను వచ్చేదాకా ఎక్కడికీ వెళ్లకు!" అంది.

"అలాగేనమ్మా! రాత్రి వొచ్చేస్తారా?" అంది పార్వతి ఆమె వెనకాల నడుస్తూ.

"కుదిరితే ఉండిపోతాను- ఆయన ఒప్పుకోవాలి గదా!" అంది మాలిని.

"అయ్యగారు ఒప్పరులెండి! ఈ పదిరోజుల్లోనూ మీకు సగం నిద్ర కూడా లేదు!" అంది పార్వతి.

"నిద్ర అంత ముఖ్యం కాదులే!"అంది మాలిని. పార్వతిది మొద్దునిద్ర-అవకాశం దొరికితేచాలు నిద్రపోతుంది. ఒకొక్కప్పుడు అవకాశం దొరక్కపోయినా నిద్రపోతుంది. వంటలో మధ్యన పనిలేకపోతే పదినిమిషాల వ్యవధిలోకూడా నిద్రపోగల మనిషి. రెండుమూడుసార్లు మాలిని అలాటి నిద్రలో పార్వతిని లేపాల్సివొచ్చింది.

"అవునమ్మా!- అవసరమయితే అయ్యగారి దగ్గర నేనుంటాను" అంది పార్వతి.

"అలాగేలే! ఇల్లు చూసుకో" అంది మాలిని మెట్లు దిగి కారుదగ్గరకి వెడుతూ. మాట జవదాటదు పార్వతి. కాని, నిద్రపోకుండా ఈ జాగ్రత్తలు పదేపదే చెప్పక తప్పదు మరి. కాని, ఇంట్లో ఉన్న పామెరానియన్ వల్ల పార్వతి నిద్రపోయే అవకాశం తక్కువ. మాలిని ఉంటేతప్ప, మోహన్ అనే ఆ పామెరానియన్‌కి అంతా ఆట కావాలి. పార్వతి నిద్రపోతే భరించదు మోహన్. ఆ కుక్కకి ఎంత విశ్వాసం ఉందో పార్వతికీ అంతే. ఉండీ ఉండీ కూరలు మాడ్చినా, పాలు నిప్పులపాలు చేసినా, వంటలో అతి గొప్ప చాకచక్యంఉన్న పార్వతి చేతిభోజనం వాసుదేవరావుకి ఒక ప్రత్యేకమైన సంతృప్తి.

కారు తుడుస్తూన్న డ్రైవర్ వొచ్చి ఆమెకోసం తలుపు తీసిపట్టుకుని నిలబడ్డాడు. ఆమె అతన్ని గమనించలేదు. కాని ఆమెని చూడగానే అతనికి షాక్ కొట్టినట్టు అయింది. ఇక్కడ డ్యూటీ ఇవాళనించే పడింది. ఇంటికీ, హాస్పిటల్‌కీ తిరగడంలో అంత శ్రమ ఉండదని అనుకున్నాడు గానీ, ఇలాటి మెరుపు తన కళ్లని క్షణమాత్రంగానే అయినా, గుడ్డివాడిగా చేసేస్తుందని అతను అనుకోలేదు. ఆమె అందం అలాటిది. కాని మురళీ అందాన్ని ఇంతకుముందూ చూశాడు. అప్పుడు ఇలాగ కాదు– చివికిపోతోన్న ఒక పాత ఇంట్లో బల్లకుర్చీలో కూర్చుని చూస్తోంటే మాలిని పాత చాపమీద కూర్చుంది. అప్పుడు ఇలాగ కానే కాదు!

తలుపు మీద చెయ్యివేసి కూర్చోబోతున్న మాలిని ఆగి ఒక్కసారి వెనక్కి నడిచింది. ఆ నడకలో ఉన్న ఠీవినీ, వయ్యారాన్నీ గమనించకుండా ఉండలేకపోయాడు మురళీ. అతని గుండెలు కొట్టుకుంటున్నాయి. చివరి కామె మళ్లీ వొచ్చి కూర్చుని, "హాస్పిటల్" అని చెప్పేదాకా అతనికి మైకం కమ్మినట్టు ఉంది. కాయకి పరువు వొచ్చినట్టు ఉంది మాలిని!

అతి కష్టంమీద తనని తాను సంబాళించుకుని మురళీ కారు నడిపేడు. ఆమె దిగడంకోసం తలుపుతీసి పట్టుకున్నాడు. ఆమె చేతిలోని సామాన్లు అందుకోబోయాడు– కాని ఆమె వారించి చేతితో వెనకసీటులో ఉన్న పుస్తకాల పాకెట్ చూపింది. వాటిని అందుకుని మురళీ ఆమె వెనకాల నడుస్తూంటే ఆమె వొంటినించి వెలువడుతోన్న సుగంధం అతన్ని మరింతగా బాధ పెట్టింది.

హాస్పిటల్ ఫస్ట్‌ఫ్లోర్‌లో గది.

ఆమె సున్నితంగా తలుపుతట్టి, లోపలికి వెళ్లింది.

ఆమెకోసమే చూస్తోన్న వాసుదేవరావు, "రా మాలినీ! – ఇంకా రాలేదేమా అని చూస్తున్నాను" అన్నాడు. మాలిని అతని దగ్గరగా వెళ్లి భుజాలమీద చేతులువేసి లాలనగా "సారీ! అక్కడ అంతా చూసుకుని వొచ్చేసరికి చాలా ఆలశ్యం ఐపోయింది" అంది.

"ఫరవాలేదులే" అన్నాడు వాసుదేవరావు.

నిజానికి నాలుగ్గంటలకి వొస్తానన్న మాలిని పది నిమిషాలు ముందుగానే వొచ్చింది. వాసుదేవరావు పరిస్థితి అలాగ ఉంది. అతనికి టైము సరిగ్గా తెలియడంలేదు.


టైపులు
టైపులు
టైపులు
టైపులు
టైపులు
టైపులంటేటైపులు స్వతంత్ర

స్వతంత్ర టైపు ఫౌండర్సు
గాంధీనగరం, విజయవాడ-520 003.
PHONE: 63692 & 76334

టేబిల్‌మీద పేర్చిన మందులన్నీ చూసి, వాటిని సరి చేసి, అతని పక్కన కొంచెంసేపు కూర్చుంది మాలిని. అతనూ మాట్లాడలేదు— ఆమెని చూస్తూంటే అతనికి సంతృప్తి. దానిలోనే అతడు మునిగి తేలుతూ ఉన్నాడు.



కనిపించేలాగ. పెరిగిన తెల్లటి గెడ్డం వెనక నీరసంగా ప్రశ్న.

"బాగున్నారు. మీరు విశ్రాంతి తీసుకోండి" అంది మాలిని.

పేలవంగా నవ్వేడు వాసుదేవ రావు. అంతా తన చేతులు దాటి పోతోందన్న గుర్తింపు అతని కళ్లలో ఉంది.

"మీకు బెంగగాఉంటే వాళ్లని రమ్మంటాను" అంది బాధగా మాలిని. అతన్ని చూసినకొద్దీ ఆమెకి గుండె చెదిరిపోతోంది.

మాటలు ఆ పరిస్థితికి వన్నెలు దిద్దవు. అంతగా మాటలాడే పరిస్థితిలోనూ లేడు అతను. నీరసంలో ఏమి మాటలాడాలో తెలీదు. మాటలాడే శక్తే లేదు.

"పళ్లరసం తెచ్చాను" అంది మాలిని, నిలబడి.

"ఇయ్యి."

మాలిని జాగ్రత్తగా గ్లాసులో పోసి ఇచ్చింది.

వాసుదేవరావు ఆమె చేతులని తన చేతులతో పట్టుకుని తాగేడు. అందులో అతనికి సంతృప్తి ఉండటమే కాదు; గ్లాసు పట్టుకుని తాగడానికి అతనికి శక్తి లేదు. అంత నీరసంగా ఉన్నాడతను.

సగం తాగి ఆమె చేతులు తోసేసి వెనక్కి పడుకుని నిట్టూర్పు విడిచి, "పిల్లలు...." అన్నాడు ప్రశ్న ముఖంలోనే వొద్దు అని తల ఊపేడు అతను గెడ్డం రాసుకుంటూ.

"నేను వెళ్లేదా?"

వాసుదేవరావు సమాధానం ఇవ్వలేదు. అంత పెద్ద నిర్ణయానికి కావలసిన ఆలోచనకి అతనికి శక్తి లేదు. ఒకప్పుడు వాళ్లిద్దరినీ బోర్డింగ్‌స్కూల్‌కి పంపుతానంటే మాలిని ఏడిచింది. కిరణ్, అరుణ్ అంటే ఆమెకి ప్రాణం. తన కడుపున వాళ్లు పుట్టకపోయినా, తన మనసులో వాళ్లు కన్న బిడ్డలే.

"వాళ్లిక్కడ ఉంటే పాడవుతారు" అన్నాడప్పుడు వాసుదేవరావు. అతని ఉద్దేశం ఆమెకి తెలుసును. అంతగా ముద్దుచేసింది వాళ్లని. తాను కనలేని పిల్లలకి ప్రత్యామ్నాయంగా వాళ్లిద్దరూను. అనురాగం పొంగి పొంగివాస్తోంటే

వాళ్ళిద్దరినీ అందులో ముంచినట్టు ప్రవర్తించింది. నిన్న గాక మొన్నలాగ ఉంది. కాని పదహారు నెలలయింది! సెలవులకి వొచ్చి వెళ్ళి ఒక నెల అయింది. వాళ్ళని చూడాలని ఉంది.

కాని వాసుదేవరావుని వొదిలి వెళ్ళేదీ లేదు. అతను చాలా విషమస్థితిలో ఉన్నాడని ఆమెకి తెలుసును. ఆ నిజాన్ని తననించి తానే దాచిపెట్టినా, ఒక్కొక్కరోజు ఒక్కొక్క క్షణంలా అది తనలోకి తొంగిచూస్తూనే ఉంటుంది. జరగబోయేదాన్ని చూడకుండా కళ్ళు మూసుకున్నా అది జరిగే తీరుతుంది. కాని, చేసేదేమీ లేనప్పుడు కళ్ళు మూసుకోడంకన్నా చెయ్యగలిగేదేముంది?

కుర్చీ మంచానికి దగ్గరగా లాక్కుని అతని సుదుటి మీదా, గుండెలమీదా తేలిగ్గా రాస్తూ ఆలోచనల్లోకి జారిపోయింది మాలిని. ఎప్పుడో కాని ఆలోచనలని విశృంఖలంగా వొదిలెయ్యడం ఆమెకి అలవాటులేదు. వాసుదేవరావు నిద్రలోకి జారుకున్నాడు. మళ్ళీ గంటలోనో రెండుగంటలలోనో అతనికి తెలివి వొస్తుంది. రాత్రి మందులిచ్చి అతన్ని నిద్రలోకి తోసేస్తారు. మళ్ళీ రేపు ఉదయందాకా అతనికి తెలివి రాదు. ఎనిమిది దాటగానే నర్సులు అతన్ని శుభ్రం చేస్తారు. అప్పటికి మాలిని విధిగా వొస్తుంది.

ఇలాగ తాను కూర్చున్నా, దాని వలన అతనికి ఏమీ ఆనందంలేదనీ మాలినికి తెలుసును. తాను వొచ్చేదాకా ఎంత ఆత్రంగా చూసినా, కొంచెంసేపటి తరవాత ఆమె వెళ్ళిపోయేదాకా ఆయనకి అశాంతిగా ఉంటుంది.

"నిన్ను కట్టుకుని నీ గొంతుక కోశాను" అన్నాడు ఒకటి రెండుసార్లు.

నిజమేనా?

కాదు. కాదు. అనుకుంది మాలిని. నిజానికి అతను తనని కట్టుకోలేదు. తానే అతన్ని కట్టుకుంది. తన రక్షణ కోసం, తన ఆనందంకోసమూను. నాకు ఏభై వెళ్ళేయి అని అతనే చెప్పేడు. మరో పదేళ్ళు ఎక్కువలాగే కనిపించిన విషయం కూడా మాలినిని బాధపెట్టలేదు. ఆత్మగౌరవం వొదిలి పదిమందికి వొళ్ళు వొప్పజెప్పకపోతే బ్రతకలేని పరిస్థితిలో ఆమె భయంకరమైన సమస్యలో పడింది. రోడ్డు పక్కన చెట్టుకి పూసిన పువ్వులాగ అందరికీ తాను లోకువ అయిపోయింది. మొదట తన తీక్షణతకి భయపడి దూరం దూరంనించే కళ్ళతో తాగేస్తూ మనసుతో తినేసేవాళ్ళే క్రమంగా దుర్భరమైన కోరిక ఇచ్చే ధైర్యంతో సాహసాలు చేసి ఆమెని ఆశపెట్టీ భయపెట్టీ వాగ్దానాలుచేసీ ఆమెని విప


*With Best compliments from :*

**RELIANCE GRAPHIC ENTERPRISES**

3-4-481/3, BARKATPURA,
HYDERABAD-500 027.

*DISTRIBUTORS FOR :*

M/s. UNION CARBIDE INDIA LIMITED
for EMMO AND GOLDEN YELLOW PROCESS ZINC SHEETS.

*For all your requirements in offset, Letter Press and Block Making Materials please dial : 6 5 1 9 7.*

రీతంగా బాధపెట్టసాగారు. ఆఫీసులో అందరూ— అటెండరు మొదలుకుని అయ్యగారిదాకా— తననే గురిచేసి బాణాలు వెయ్యసాగేరు, ప్రార్థన, అర్థింపు, బెదిరింపు— ఒక్కొక్క మనిషి తాహతుని బట్టి తన కాళ్లకి బంధాలలాగ రోజూ తగిలేవి. తప్పించుకుని తిరగడం పద్మవ్యూహంలో గంతలు కట్టుకుని యుద్ధంచేస్తూన్నట్టు అయిపోయింది. అయ్యగారు చివరికి చెయ్యిపట్టుకున్నాక చెంపదెబ్బ కొట్టక తప్పలేదు. ఎండిపోయిన అతని ఎముక చిట్లింది. ఈ ఉదంతం విన్న యూనియన్‌వాళ్లు పోరాటం సాగిద్దామన్నారు. వాళ్లకి తన మద్దతు ఉంటే చాలు. అన్నీ వాళ్లు చూసుకుంటారు. కాని, వాళ్లు ఉత్సాహంకోసం ఎదురుచూసిన మద్దతు ఏమిటో చాలా త్వరగానే తెలిసింది. ఉద్యోగం వొదులుకుంది.

దరిద్రంలో పుట్టి పెరిగి చావడానికి సిద్ధంగా ఉన్న అమ్మానాన్నా ఆ మాట విని మతులు పోగొట్టుకున్నారు. మిగిలిన మాటలేవీ వాళ్ళు వినలేదు— ఉద్యోగానికి రాజీనామా ఇచ్చిన మాట మాత్రమే శ్రవణశక్తి అంతగాలేని వాళ్లకి వినిపించింది. రేపటి నించి ఏం తినడం? అన్నారు. అప్పటికి ఉన్నదంతా అమ్మి లేనిది ఎలాగో తెచ్చి నలుగురు ఆడపిల్లలకి పెళ్లిచేసి అలిసిపోయిన ఆ ఇద్దరూ మాలినిని రకరకాలుగా తిట్టేరు. 'మన బంగారం మంచిది కాకపోతే కంసాలిని అని ఏం లాభం?' లాటి వేదాంతాలూ, సామెతలూ అప్పజెప్పేరు. 'ఎలాగో ఓలాగ' ఆ ఉద్యోగం నిలబెట్టుకొమ్మన్నారు. "ఇన్నేళ్ళు వొచ్చి అందరు మగాళ్ల మధ్య తిరుగుతున్నాక అందరినోటా నువ్వెప్పుడో పడ్డావు. కొత్తగా ........" అని అమ్మ ఆగింది. నాన్న సమర్థింపుగా తల ఊపి మాట్లాడకుండా ఊరుకున్నాడు. ఆ రోజు మాలినికి దుఃఖం వొచ్చింది— తననీ వాళ్లనీ చూసి. ఆకలి బాధ వాళ్లకి, వడ్డీల బాధ, మనవరాళ్ల బాధ, అల్లుళ్ల బాధ— లేకపోతే అలాగ అనరు. కాని, మాలినికి ఎంత అందం ఉందో అంత ఆత్మగౌరవం ఉంది. ఎలాటివాడైనా, పెళ్లిఅయి నలుగురు పిల్లల తండ్రి అయినా, ఆమెని ప్రేమతో కరిగించగలిగి ఉండేవాడు. కాని ఈ బెదరింపులూ బేరాలూ— ఛీ! అనుకుంది. ఏమీ చెయ్యకుండా చచ్చిపోతే బాగుండు ననిపించింది. కాని— ఈ ముసిలివాళ్లని ఎవరు చూసుకుంటారు? పిల్లల్ని కనడం కన్న నేరమేమీ చెయ్యలేదు వాళ్ళు. నలుగురు అనాకారుల తరవాత ఈ కుందనపు బొమ్మ ఎవరని అడిగే అంత అందంతో తనని కన్నారు— కావాలనో వద్దనో. కాని....

ఆ పరిస్థితుల్లో అయ్యగారికి మొగుడు, కంపెనీకి అధిపతి అయిన వాసుదేవరావుని చూద్దామని అనుకుంది


*With Best Compliments from:*

**Balaji Sanitary Syndicate**

*Engineers & Contractors*

28-5-11/6, Yellammathota, Jagadamba Jn.
VISAKHAPATNAM - 530 020

*Stockists:*
"PARRYWARE" & "NEYCER" CERAMICS

*Distributors :*
PALLAVI POTTERIES
REBBENA - 504 292.

మాలిని. అతనేమో చేస్తాడని కాదు. ఆత్మహత్యలోని న్యూనతని గర్హించుకుని. ఏదో ఒకటి చెయ్యాలి కదా అని. అంతకు ముందు అతని మంచిపేరుని గురించి మాలిని విని ఉంది. అందుకే చిన్న ఆశ. చిన్నదే, కాని, ఆశ.

"ఎవరమ్మా నువ్వు?" అన్నారు వాసుదేవరావు తనని చూడగానే. అప్పటికి ఘూర్ఖాచేత అవమానం పొంది ఉన్న మాలిని కిందటి గంటా ఎంత హీనంగా గడిపిందో మరచిపోయింది. అంత తియ్యగా ఉంది అతని పలకరింపు.

చెప్పింది మాలిని. చెప్తోంటే దుఃఖం వొచ్చింది. దిగమింగుకుంది. అతనిముందు దిగజారడం ఆమెకి ఇష్టం లేదు. కాని, కోపంగా మొదలుపెట్టిన మాలిని అతని సమక్షంలో క్రమంగా ఎవరి కథో చెప్తోన్నట్టు చెప్పింది. అతనికి ఎదురుగా అలాగ సోఫాలో కూర్చుని అతను ఇచ్చిన కాఫీ తాగుతూ వివరంగా చెప్పేసరికి ఆమెకి సిగ్గుపేసింది. వాసుదేవరావు అంతా మర్యాదగా విన్నాడు. మధ్య మధ్య అవసరమైన ప్రశ్నలు వేశాడు. అంతా విని, "నీకు క్షమాపన చెప్పాలమ్మా! వాళ్లు నీ కథని చాలా అసహ్యంగా చెప్పేరు. కాని, నాకు అనుమానంగానే ఉంది. నువ్వు అక్షరాలా నిజం చెప్పేవని నాకు తెలుసును" అన్నాడు.

"చాలండీ! మీరు క్షమాపణ చెప్పనక్కరలేదు. సహృదయతతో విన్నారు. అదే చాలు. నేను వెడతాను." అని లేచి నిలబడింది మాలిని. అతన్ని ఇంక ఏమీ అడగాలని కాని, అతన్నించి ఏమైనా పుచ్చుకోవాలని కాని ఆమెకి అనిపించలేదు.

"కూర్చో మాలినీ! ఆ మాత్రం ఆత్మగౌరవం నాకూ ఉంది" అన్నారు ఆయన తనని కూర్చోమని సైగచేస్తూ. పది నిముషాలు ఆలోచించి, "నీకు ఉద్యోగం అవసరం. నీ బట్టలూ అలంకారాలు చూస్తే తెలుస్తూనే ఉంది! కాని, నలుగురిమధ్య ఉండవలసిన మనిషివి కావు నువ్వు!— నీ తప్పు కాదమ్మా! దేవుడి తప్పు. మగవాళ్లే నీ శత్రువులు కాదు; ఆడవాళ్ళు గూడా నీ శత్రువులే!" అన్నాడు.

ఏమంటుంది? అంతా మాలినికి తెలిసిన విషయమే. ఆఫీసులో అత్యసహ్యమైన మాటలూ, తనని గురించిన కథలు చెప్పేవాళ్లలో ఇద్దరు ముఖ్యులు ఆడవాళ్లే. తెలుసును.

"మీరు చెప్పేది నిజమేనండీ! మళ్లీ మీకు తలనొప్పి తెచ్చే సమస్యలని సృజించాలని లేదు" అంది మాలిని లేచి నిలబడుతూ. కూర్చోమని ఆయన మళ్లీ సైగచేశాడు.

"నాకు రెండు కంపెనీలు ఉన్నాయి. కాని నువ్వు అక్కడా మనలేవు. ఒకమాట చెప్తాను— ఆలోచించుకో!

*With Best Compliments from:*

**BATCHU LINGIAH & SONS**

PAPER MERCHANTS

GENERAL BAZAR, SECUNDERABAD-500 003.

Grams: "NEWSPRINT" Phone: 72997

ఇంటి దగ్గర నా సెక్రటరీకి అరబ్ దేశాల్లో ఉద్యోగం వొచ్చి వెళ్ళిపోతున్నాడు. చెయ్యగలిగితే ఆ పని నువ్వు చూడు. నీ పాటి చదువుతో పని చెయ్యగలవు! కాని, పనివేళ అంటూ ఉండదు మరి. ఆలోచించుకో."

"చేస్తాను" అంది మాలిని ఆయన పూర్తి చెయ్యకుండానే.

ఆయన నవ్వేడు.

"అంత తొందరపడకు. ఇక్కడ ఆఫీసులనీ ఇల్లు అనీ అంత నిర్దిష్టంగా విభజన ఉండదు. మూడేళ్ల కిందట నా భార్య పోయింది. పిల్లలని— ఇద్దరు అబ్బాయిలని నాకు ఒప్పజెప్పింది. ఒకడికి పదీ, మరొకడికి తొమ్మిదీను. వాళ్లు నీకొక అదనపు బాధ్యత."

"ఫరవాలేదు...."

"అయినా ఆలోచించుకో.... రేపు రా."

ఆయన లేచాడు. మాలిని అతనికి నమస్కరించి ఇంటికి చేరింది.

"ఎక్కడికి కెళ్ళావే," అన్నారు అమ్మా నాన్న. వాళ్లు వార్ధక్యంలో జంట కవుల్లాగ మాట్లాడతారు.

మాలిని చెప్పింది అంతాను.

"ఏమిస్తాడూ!" అంది అమ్మ.

"అడగలేదు" అంది మాలిని.

నెత్తి కొట్టుకున్నాడు నాన్న, ఇంత మూర్ఖత్వం ఏమిటని.

మర్నాడు బయలుదేరుతుంటే అమ్మ, "చూడూ! గడుసుతనం నేర్చుకో!— ఏభై అంటే అంత పెద్ద వయసు కాదు. నీకు మాత్రం పాతిక దగ్గరపడటం లేదూ!" అంది.

"ఛీ! ఏమి ఆలోచన!" అంది మాలిని ఆమె ముఖంలోకి చూస్తూ. ముడతలుపడి అందవికారంగా ఉంది ఆ ముఖం. ఇలాంటి ఆలోచనల వల్లనే అనుకుంది మాలిని. అదొక బురద. బురదలోనించి పద్మం రావొచ్చును. ఎప్పుడో. ఎక్కడో. కాని బురదలోనించి బురద రావడమే సహజం.

ఆ రోజు పనిలో జాయినయింది. లాంఛనాలేమీ లేవు. ఒక వారం అప్పటి సెక్రటరీ తాను చెయ్యాల్సిన పనులన్నీ విశదీకరించాడు. కాగితాలు ఎలాగ పరీక్షించాలో, ఎలాగ వాటిని అదుపులో పెట్టుకోవాలో చెప్పేడు. టెలిఫోన్ మీద ఎలాగ పనులు చేయించాలో, ఏ రకం కాల్‌కి ఎలాటి చర్య తీసుకోవాలో చెప్పేడు. ఆ వారమూ అతను


*With Best Compliments from*

FOR THE FIRST TIME IN COASTAL ANDHRA

# VIDEO GAMES

VISAKHAPATNAM

చాలా శ్రమపడ్డాడు. పొరపాటున లాగ అతను ఆమెని తాకటం కన్నా ఏమీ చెయ్యలేదు. వెళ్లిపోయేవాడితో ఆ మాత్రం దానికి ఘర్షణ పడడం ఇష్టంలేకా, నిజానికి అట్టే పట్టించుకోకా, మాలిని ఏమీ అనలేదు.

"పదిన్నరకి కాఫీ తెస్తారు. పన్నెండున్నరకి భోజనం_ రాత్రి ఎనిమిది దాకా వెళ్లకపోతే డిన్నర్ కూడా ఇక్కడే. సాయంత్రం టిఫిను సరేసరి" అన్నాడతను మూడురోజుల తరువాత కొత్తగా చెప్తోన్నట్టు.

"తెలిసింది" అంది మాలిని. అతను గల్ఫ్‌లో హాయిగా ఉండి ఉంటాడు.

వాటన్నిటికన్నా ముఖ్యం ఆ పిల్లలనిద్దరినీ కలియడం.

"అయామ్ కిరణ్!" అన్నాడు పెద్దవాడు.


"అయామ్ అరుణ్!" అన్నాడు చిన్నవాడు.

ముగ్గురూ లంచ్ దగ్గర కలిశారు. వాసుదేవరావుగారు పన్నెండుకే తిని రెండున్నర దాకా నిద్రపోతారు. వీళ్లకి ఆయన సూచనలు ఇచ్చి ఉంటారు అనుకుంది మాలిని. వాళ్లకి ఇంట్లో గవర్నెస్ ఉంది. చాలా గట్టి మనిషి. వాళ్ల ఆలనాపాలనా అంతా ఆమెదే. కాంపౌండ్‌లో ఇల్లు ఒకటి ఆమెది. భర్తతో ఉంటోంది. ఆ భర్తకి చిన్న మోటార్ గరాజ్ ఉంది.

పిల్లిద్దరూ చాలా ముద్దుగా ఉన్నారు. మెరిసిపోతూన్న కళ్లు. ముద్దొచ్చే ముఖాలు. తియ్యగా ఉన్నారు. చాలా తియ్యగా. వాళ్లని చేతుల్లోకి తీసుకుని లాలించాలనిపించింది. కాని, ముగ్గురూ టేబిల్ దగ్గర ఉన్నారు. మనసులోనే వాళ్లని తనకి దగ్గరగా తీసుకుంది మాలిని. వాళ్లు తనని ప్రేమిస్తారని ఆశపడింది. తనకి వాళ్లంటే అప్పుడే, అక్కడే ప్రేమ పుట్టింది.

మూడు నెలల్లో వాళ్లు చాలా దగ్గర అయారు. ప్రేమ ప్రేమను సృష్టిస్తుంది, దీపం మరో దీపాన్ని వెలిగించినట్టు. మాలినిలో అన్ని రంగుల ప్రేమలూ నిక్షిప్తంగా ఉన్నాయి. ఏ మాత్రం స్పందన కలిగినా, వీణలోని సంగీత తరంగాల లాగ అవి బయటికి వస్తాయి. ఆ పిల్లలిద్దరూ ఆమెని ఒక నాడు పెనవేసుకోగానే ఆమె వాళ్లకి తల్లి అయిపోయింది. అది దాచుకోవాలి. మాలిని దాచుకుంది. కాని, ఆ దాపరికంలో బాధ: నొప్పి. వీలుదొరికినప్పుడల్లా వాళ్లు ఇద్దరూ వొచ్చేవారు. ఆ నొప్పి భరించలేని సంతోషమై మరొక తియ్యటి బాధ సంతృప్తిగా ఆమెని ఆక్రమించేది. తనకి జీతం అక్కర లేదు. వాళ్లతో ఉండనిస్తే చాలు అనుకునేది మాలిని. గవర్నెస్‌కి ఇవన్నీ కిట్టేవి కాదు. డిసిప్లిన్, వర్క్ ఈ రెండూ






ఆమెకి రెండు కళ్ల లాటివి. జీవితానికే వాటిని కళ్లుగా చేసింది ఆమె. గవర్నెస్.

మొదట ఆలశ్యం అయినప్పుడల్లా ఆయన కారిచ్చి ఆమెని ఇంటికి పంపేవాడు వాసుదేవరావు. ఆలశ్యంగా ఇంటికి చేరినప్పుడల్లా అమ్మ దొంగచూపులు చూసేది. మాలినికి ఒంటిమీద తేళ్లు పాకినట్టు ఉండేది. ఏమీ మాట లాడేది కాదు. అమ్మ రుసరుసలాడేది. కుటుంబం, వంశం, పరువు, ప్రఖ్యాతి లాటి మాటలు వినిపించేవి. ఇంటికి రాక పోతే బాగుండుననిపించేది.

ఒకనాడు మాలిని ఇంటికి రాలేదు.

ఆ రోజు అరుణ్‌కి జ్వరం. వాడి దగ్గర ఉండిపోవాల్సి వొచ్చింది. రేపు తెల్లవారేసరికి వొస్తానని మాలిని ఎంత చెప్పినా వినలేదు వాడు. మందులు వేసుకోననీ, పాలు తాగ ననీ మొరాయించాడు. వాసుదేవరావు కూడా వీలైతే ఉండ మన్నాడు. ఇంటికి కబురు చేస్తానన్నాడు. ఉంటానన్నది మాలిని. ఇంటికి కబురు అక్కర్లేదంది. ఆ రాత్రి అంతా వాడి దగ్గర పడుకుంది. తుళ్లిపడి లేచినప్పుడల్లా ధైర్యం చెప్పి, మందులు వేసింది. అలాగ నాలుగు రోజులు గడిచాక అరుణ్ ఆరోగ్యం బాగుపడింది. అయిదో రోజున పదిగంట లకి ఇంటికి వెళ్లింది. అనుకోని దిగులు కలిగించాడు ఆ చిన్నవాడు. ఆమెకి జ్వరం వొచ్చినట్టే ఉంది. శరీరానికి కాదు.

"మేము బ్రతికే ఉన్నామే" అంది అమ్మ ఏడుపుకి లంకించుకుని. ఏడుస్తూనే కాఫీ తాగింది.

"ఇప్పుడేమయింది?" అంది మాలిని.

"నిన్ను చూస్తేనే తెలుస్తోందే! చెప్పాలా! అప్రదిష్ట! అప్రదిష్ట! అయినా ఏ భైపైబిడ్డ వాళ్లకి అదేం పోయేకాలమో! వాళ్లకి లేకపోతే వీళ్లకైనా ఉండొద్దూ! ఖర్మ! ఖర్మ!" అంది అమ్మ.

ఆ క్షణంలో నిర్ణయాలు తీసుకుంది మాలిని.

ఆయన రెండు రోజుల కిందట జీతం ఇచ్చేరు. ఎనిమిది వొందలు. కవరు తీసుకుని వెడుతూంటే "చూసుకో!" అన్నారు.

"చూడక్కరలేదండీ!"

"నీ జీతం ఎంతో నీకు తెలియాలిగా!– శ్రమపడు తున్నది నువ్వు– తగినట్టు ఇచ్చారా లేదా అని చూసుకో వాలిగా!"

"అక్కర్లేదు" అంది మాలిని.

గంట పోయాక కవరు తెరిచి చూసింది. ఎనిమిది వంచలు! ఏదో పొరపాటు జరిగిందని అనుకుంది. వెంటనే

వెళ్లి ఆ మాటే ఆయనతో చెప్పింది– "ఎక్కువ ఇచ్చారండీ! అక్కడ రెండువందల ఏభై ఇచ్చేవారు. ఇక్కడ నేను పనిచేస్తున్నది తక్కువ. కాక భోజనాలన్నీ ఇక్కడే...." అంది.

నవ్వేడు వాసుదేవరావుగారు.

"ఎక్కువ కాదమ్మా!– నీ కెంత ఇచ్చినా తక్కువే నని నేను కాదు, కిరణ్ అరుణ్ కూడా అంటారు. ఖర్చులు లేకపోతే దాచుకో! ఇంటి ఎదురుగానే బేంక్ ఉంది!" అన్నారు!

పేరుకి వొంద బేంకులో వేసి మిగిలినది ఇంట్లో ఇవ్వడానికి దగ్గర ఉంచుకుంది. వాళ్లకి దరిద్రం అన్నమాట మరపుకి రావాలని ఆమెకి కోరిక.

అమ్మ వాలకం చూసి తనకున్న నాలుగు చీరలూ రెండు పుస్తకాలూ పాత సూట్ కేసులో వేసుకుని ఆమె చేతిలో మూడు వొందలు పెట్టి "మీకు అప్రదిష్ట వొద్దులే! నేను ఇంక రాను" అంది మాలిని. ఆమెలో లోపల జ్వలించి పోయింది.

"ఇదేనా ఇచ్చాడు వాడు?" అంది అమ్మ రెండుసార్లు డబ్బు లెఖ్ఖ పెట్టి.

మాలిని మాట్లాడలేదు. సూట్ కేసు తీసుకుని బయటికి నడవబోయింది. "అంత కోపమైతే ఎలాగే? కన్నతల్లిని, ఏదో అంటాను– కాని అలాగ వెళ్లిపోవడమేనా? మామాట ఏమిటి?" అంది అమ్మ.

"ఫరవాలేదులే. నెలకోసారి వొస్తాను. ఎంతో కొంత ఇస్తాను" అంది మాలిని.

"ఎంత?"

జవాబు చెప్పకుండా బయటకి నడిచింది. "నాకు ఒక్కటీ శుభ్రమైన చీర లేదే! నీకు తెలీదా?" అన్నమాటలు విని ఒక్క చీర ఉంచుకుని మిగిలినవి నులకమంచం మీద పడేసి బయటికి నడిచింది. ఆ తరవాత ఆమె ఇంటికి వెళ్ల లేదు. పిల్లల గదుల పక్కన ఆమెకి కేటాయించిన గదిలో ఆమె ఉండడానికి ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. వీలు కుదరగానే ఎక్కడో చిన్న ఇల్లు తీసుకుని ఉండాలని అను కుంది మాలిని. అది ఆలోచనగానే ఉండిపోవడానికి చాలా పరిస్థితులు దోహదంచేశాయి.

"నువ్వింక వెళ్లు– పిల్లలు ఎదురుచూస్తున్నారు" అన్నాడు కొంత స్పష్టంగా వాసుదేవరావు. ఆ మాటలు మాలినిని ప్రస్తుతంలోకి తెచ్చాయి.

పిల్లలు ఇంట్లో లేరని అతనికి చెప్పాలనిపించలేదు.

"కొంచెం పళ్లరసం తాగండి!" అంది. ఆమె గొంతుకలో భయం, దైన్యం లేవు. ప్రేమ వుంది.


Diwali Greetings to
Our Clients and Well Wishers

**VEERALAKSHMI ENTERPRISES**

**125/F-6, Sree Balaji Complex, Sultanpet, BANGALORE-560 053**
**Grams : 'BOXBOARDS' Phone : 70004**

**Wholesale Dealers for**
**M/s. Paper & Pulp Conversions Ltd., Pune**

*Manufacturers of*
Super White Deluxe Duplex Boards, Super White Triplex Boards, Corrugated Media, Mill Boards & Unbleached Duplex Board, File Boards, Stationery Boards etc.

**M/s. Eurokote (India) Ltd., Pune**

*Manufacturers of*
Plastic Coast Coated Boards, Papers in White & Colours

"తాగితే వెళ్ళిపోతావా? చీకటి పడింది!"

"అలాగేనండీ!" అంది మాలిని.

కిందటిసారి మిగిలిన రసం అతను పూర్తిచేశాడు. "ఇంక వెళ్ళు- ఉదయం రా!" అన్నాడు.

వాదించి అతన్ని అలసట పెట్టడం ఇష్టంలేక బయలు దేరింది మాలిని. అతని నుదుట విభూది పెట్టి, పువ్వు తల వైపు పెట్టింది. పుస్తకాలు టేబిల్‌మీద పెట్టి, "అయితే, వెళ్ళనా? తొందరలేదు" అంది. నర్సు వొచ్చింది.

"వెళ్ళు!" అని అతను కళ్ళు మూసుకున్నాడు. ఆమె గుమ్మం దాటేసరికి అతనికి నిద్రపట్టింది. లేకపోతే అతని బాధ భరించలేనిది. ఈ మత్తుమందుల ధర్మమా అని ఆ నిజం మాలినినుంచి దాచగలిగేడు.

మాలిని బయటికి వొచ్చేసరికి వీధి దీపాలు వెలుగు తున్నాయి. రెండు గంటలసేపు ఆమె అతనితో ఉంది.

కారు లాక్‌చేసి ఉంది. డ్రయివర్ లేడు. ఆమె చుట్టూ చూసింది. డ్రయివరు ఎక్కడా కనిపించలేదు. మెట్లమీద నిలబడి అటూ ఇటూ చూసింది. యూనిఫామ్‌లో ఉన్నవాళ్లు ఎవరూ ఈ చుట్టుపక్కల లేరు. వాసుదేవరావు కంపెనీలలో ఎవరు పనిచేసినా ఎప్పుడూ నీట్‌గా బట్టలు వేసుకోవాల్సిందే. తగిన జీతం ఇవ్వడం, తగిన పని చేయించుకోవడం వాళ్ళ ముఖ్యమైన ఉద్దేశాలు.

ఆమె పది నిమిషాలు నిలబడ్డాక తీరుబాటుగా వచ్చాడు డ్రయివరు. పిల్లలు ఉదయం పిక్నిక్‌కి వెళ్లేరు. అలిసి వొస్తారు. వాళ్ళని చూడాలని ఆతృతతో ఉన్న మాలిని చిరాకుగా, "పదిహేను నిమిషాలైంది- చూస్తున్నాను. కారు వొదిలి వెళ్ళకూడదని తెలీదా?" అంది.

తానెవరో తెలీదు, తెలిస్తే అలాగ మాట్లాడదు అను కొన్నాడు మురళి. ఆమె పుట్టుపూర్వోత్తరాలన్నీ తనకి తెలుసును. ఆ విషయం ఆమెకి ప్రస్తుతం తెలీదు. త్వరలోనే తెలుస్తుంది.

స్టీరింగ్‌ముందు కూర్చుని వెనక తలుపు తీశాడు మురళి. ఈ ఆరునెలలలోనూ అతను బాగా తిని ఎప్పుడికన్నా ఆరోగ్యంగా ఉన్నాడు. యూనిఫామ్ తీసేస్తే అతను మరీ ఆకర్షణీయంగా ఉంటాడని చాలామంది అతనికి చెప్పేరు. ఓవర్‌టైముతో కలిపి నెలకి దగ్గరదగ్గర తొమ్మిదివొందలు ముడుతోంది. బేంకులో డబ్బు ఉంది. రేపు మంచి టెరిలిన్ పంట్లాం, బుష్‌షర్టు కొనుక్కుని ఆ బట్టలు వేసుకుని ఈమెకి కనిపిస్తే....

*With best compliments from*

# INDIA BLOCK MAKERS

**VIJAYAWADA - 520 003**

**Phone : 72295**

వెనక తలుపు వేసిన చప్పుడు వినిపించలేదు.

మురళి వెనక్కి తిరిగి చూశాడు. 'ఓహో! అమ్మగారు కదా! అంచేత తాను వెళ్ళి తలుపుతీసి పట్టుకుని ఆమెని కూర్చోపెట్టాలి మరి!' అనుకుని రీర్‌వ్యూ మిర్రర్‌లో ఒకసారి చూసుకుని నెమ్మదిగా దిగాడు. కేప్ తీసివేసి ఆమె కోసం తలుపు తీసి పట్టుకున్నాడు– తన ముఖం చూడగానే ఆమెకి జ్ఞాపకాలు వొస్తాయి.... కేవలం ఆస్తికోసం ఈ ముసిలాయనని కట్టుకుంది. నిజానికి– వేరే గతిలేక అలాగ చేసి ఉంటుంది. ఆ రోజుల్లో అయిదువేలు కట్నం అడుగుతే ఇవ్వలేకపోయారు. మొత్తంమీద బి.ఏ. అనిపించుకున్న తనకి ఆ మాత్రం ఇవ్వలేమన్నారు– సరిగదా, సుమారుగా అన్ని ఖర్చులూ తామే పెట్టుకోవాలన్నారు. అప్పటికే ఒకటిరెండు సంబంధాలు వొచ్చాయి మురళికి. పదివేలదాకా సుళువుగా వొచ్చి ఉండేవి! కాని, ఆ పిల్లలు అతనికి నచ్చలేదు. పైగా, స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం తప్పకుండా వొస్తుందని మురళి అనుకున్నాడు. అతని ఫ్రెండు అప్పటికి ఆ బేంక్‌లో పనిచేస్తున్నాడు. యూనియన్ లీడరు. "నీ కేమోయ్! నీ పెర్సనాలిటీ చూసి సినిమావాళ్లు ఎగరేసుకుని పోకపోతే మా బేంక్‌వాళ్లు కళ్ళకి అద్దుకుని నిన్ను తీసుకుంటారు.... మా వాళ్ళకి చెప్తాను. అందరూ కావాలంటే కాదనడానికి గుండెలెవరికి?... డోంట్ వర్రీ! మాంచి పార్టీలు రెండో, మూడో ఇచ్చి కాస్త అక్కడా ఇక్కడా చిన్న చిన్న బహుమతులు ఇస్తే ఆర్డరు నీ ఇంటికి– నిన్ను వెతుక్కుంటూ వొస్తుంది. దానికి అప్లికేషన్ కూడా ఎందుకూ?" అంటూ వొద్దంటూనే వాయిదాల పద్ధతిలో రెండువేలు వొదిలించాడు. ఇదిగో! అదిగో! అంటూ ఆర్నెల్లు గడిచాక "వాళ్ళకి బుద్ధి లేదోయ్! మా అందరికీ ఎంత కోపంగా ఉందో తెలుసా? వొచ్చే సంవత్సరం ఎలాగైనా స్ట్రయిక్ చేయించాలని అనుకుంటున్నాం" అన్నాడు ఫ్రెండు.

ఈలోగా ఆ వూరికి ఒక సినిమా ప్రొడ్యూసరూ డైరెక్టరూ వొచ్చారు. కొత్త నటీనటులకోసం గాలిస్తున్నారుట. ఫ్రెండ్స్ బలవంతంమీద మురళి కూడా వెళ్ళేడు. ఫొటోలు తెమ్మన్నారు. నాలుగురోజులు వాళ్ల హోటల్‌గది బయట గడిపాక రెండోసారి పిలిచి ఫొటోలు తీసుకుని, మద్రాసు వెళ్ళేక ఉత్తరం రాస్తామన్నారు. చివరికి ఇద్దరు అమ్మాయిలని స్క్రీన్ టెస్టుకోసం తీసికెళ్ళేరుట. పోలీస్ ఇన్స్పెక్టరు బావమరిదిని కో–ప్రొడ్యూసర్‌గా రమ్మన్నారుట.

వాళ్లెలా పోతేనేం? ఎంత కాలానికీ పిలుపు రాలేదు.

*DEEPAVALI GREETINGS*

**Rohini Enterprises**

**Printers' Providers, Stationers and General Suppliers**

2-1-430/6, NALLAKUNTA, HYDERABAD-500 044

Phone : 65813

**Distributors For**

"COATES PRINTING INKS"

**Stockists For**

"TAKO" CELLULOSE TAPES

వాళ్ల ఫిలిమ్ కంపెనీ పేరుకూడా మరచిపోయాడు. అడ్రసు వాళ్లు ఇవ్వలేదు. తాను అడగలేదు.

ఆ రోజుల్లో అందుకూ విచారించలేదు. ఏమంటే, ఆ హోటల్‌లోనే మాలిని కలిసింది. మరో నలుగురు అమ్మాయిల మధ్య వెలిగిపోతూ. తానూ ఇంటర్వ్యూకోసం ఎదురు చూస్తూంది. తనలాగే ఆమెకూడా వొచ్చిందన్న మాట. ఆమె తప్పకుండా సెలక్ట్ అయి హీరోయిన్ అయి, తన "సరసన" నటించాలనీ, అలాగ తప్పకుండా జరుగుతుందనే మురళి రంగురంగుల కలలు కన్నాడు. ఆ ఉత్సాహంలోనే ఆమెని పలకరించాడు. నవ్వుతూ సమాధానం ఇచ్చింది. పేరు మాలిని. ఇంటరు పాసయింది. చిన్న ఉద్యోగం చేస్తోంది. ఫలానా వారి అమ్మాయి— ఫలానా వీధిలో ఎర్ర స్తంభాల ఇల్లు.... చిన్నప్పుడు స్కూల్లో డేన్సు చేసేది. ఒక్క నాటకంలో చిన్న పాత్ర వేసింది. అలాగ, అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్పింది. ముద్దొచ్చేలాగ ఉంది అమ్మాయి. అందానికి తగిన లావణ్యం, తియ్యటి గొంతుక, చక్కటి పేరు.... అన్నిటికీ మించి అంత హాయిగా తనతో మాటలాడటం మురళికి చాలా గర్వం కలగజేసింది. ఆడది మెచ్చిందే అందం అన్నారు కదా! ఆమె కళ్ళలో నాకు అప్పటికే హీరో అయిపోయి ఉంటాను అని తెలుసుకున్నాడు.

ఆమె చిరునామా ఒక్కసారే విన్నా అతని మనసులో ఆమె రూపంతోపాటు ముద్రపడిపోయింది.

ఆమెని చివరిగా పిలిచారు. లేడీస్ ఫస్ట్ సూత్రం అవలంభించారు ప్రొడ్యూసరుగారూ, డైరక్టరుగారూను. నాలుగు నిమిషాల తరువాత డైరక్టరుగారు బయటికి వొచ్చి కూర్చుని సిగరెట్‌మీద సిగరెట్ కాలుస్తూ, శూన్యంలోకి చూస్తూ కొంతసేపు కూర్చునీ కొంతసేపు అసహనంగా పచారుచేసీ పదిహేను నిమిషాలు గడిపారు. హఠాత్తుగా మాలిని బయటికి వొచ్చింది. విసురుగా వొచ్చినా ఆమె నడకలో మరపురాని అందం. ఎటూ చూడకుండా మాలిని నడిచి వెళ్ళింది. వెంటనే డైరక్టరుగారు లోపలికి పరిగెట్టి తలుపు దభీమని వేశారు. అరగంట తరువాత ఆ రోజు ఇంటర్వ్యూలు చాలునన్నారు.

ఆమెని మరోసారి చూడాలని చాలా శ్రమపడ్డాడు మురళి.. కాని, ఎంత ప్రయత్నించినా అవకాశం దొరకలేదు. చాలాసార్లు ఆఫీసుకి వెళ్లేడు. కాని, గ్రౌండ్ ఫ్లోర్‌లో రిసెప్షనిస్టుని దాటి వెళ్లడానికి మార్గం కనిపించలేదు. ఒకటి రెండుసార్లు ఆఫీసు వదిలే సమయానికి గేటుదగ్గర నిలబడ్డాడు. కాని ఆమె దర్శనం కాలేదు.

For all your requirements of Paper Bags, Polythene Bags,
Butter Paper Bags & Envelopes

**Andhra Paper Bag Company**

General Bazar, SECUNDERABAD - 500 003; Tel. : 72749

*Seasons' Greetings & Best Wishes from :*

**Mysore Paper Corporation**

General Bazar, Secunderabad - 500 003; Tel : 72749

**Agents for :**

Sun Paper Company — Mfrs. of 'Lustre Cote' Art Paper, Art Card and Chromo Paper. Rohit Pulp and Paper Mills Ltd.,—Mfrs. of 'Pearl Glow' Art Paper, Art Card, Chromo Paper, Bankers Ledger and White Maplitho. Mysore Paper Mills Ltd. — Mfrs. of 'Bison' brand White and Kraft Paper.

ఆ క్లిష్టసమయంలో ఒక పెళ్ళిళ్ళ పేరయ్య అనే సంబంధం తేవడం కాకతాళీయంగా జరిగింది. అప్పటికి మురళి కారు నడపడం నేర్చుకుంటున్నాడు. ఎప్పటికైనా తనకి స్వంత కారు ఉంటుందని మురళికి తెలుసును. తన పర్సనాలిటీ అలాటిది. అందుకే కాదు— డైరెక్టర్‌గారు ఆ రోజు ఇంటర్వ్యూలో నీకు గుర్రంస్వారీ, కారునడపడమూ వచ్చునా అని అడిగేరు. కొంచెంకొంచెం అని నిజంకాకుండా, అలాగని పూర్తిగా అబద్ధం కాకుండా చెప్పేడు మురళి. కొంతకాలం వాళ్ళ మేనమామ కారుమీద నేర్చుకునే ప్రయత్నం చేశాడు. ఆ మేనమామకి ఒక కూతురు ఉండేది. చాలా ఆధునికంగా ఉండేది. ఆమెను షికారు తీసికెళ్ళాలనీ, కారు తాను నడుపుతూ ఆమెని పక్కన కూర్చోపెట్టుకుని, ఆచ్ఛాదనలేని ఆమెభుజాలమీద ఒక చెయ్యివేసి మరోచేత్తో డ్రైవ్ చెయ్యాలనీ మురళికి కోరికగా ఉండేది. మేనమామ ఎందుచేతనో మురళికి అభ్యంతరం చెప్పలేదు. ఆ అనుమతి కారునడపడం నేర్చుకునే విషయంలో మాత్రమే. పంగీత తనని దగ్గరకు రానిచ్చేదేకాదు. కాని ఒకరోజు తానే తన దగ్గరకు వచ్చి తీరుతుందని మురళికి నమ్మకంగా ఉండేది. కారు నడపడం నేర్చుకోవడంలో అతనికి థ్రిల్ ఉండేది. కొంత వరకూ నేర్చుకునే సరికి బి. ఏ. రిజల్టు వచ్చాయి— దురదృష్టం కొద్దీ మొదటిసారి ఫెయిలయాడు. పూర్తిగా కాదు. ఒక పార్టు పాస్. అయినా మేనమామ ఆ పాతకారు అమ్మేసి, మురళిని ఏదైనా పని చూసుకొమ్మన్నాడు. అదీ గౌరవంగా చెప్పలేదు: "నీకు పైన పొడవుగా జుత్తు ఉంది కాని లోపల ఏమీ లేదు మురళీ!— నెలకోసారి కావాలంటే వొచ్చి చూసి వెళ్లు. కాఫీ తాగు. మిగిలిన టైము వేస్టు చెయ్యకు!" అన్నాడు. సంగీత అసలు పలకరించనే లేదు. కాస్త తెల్లగా, గుండ్రంగా ఉంటుంది. కాని ఆమె మాలిని ముందర ఎందుకూ పనికిరాదు! మురళికి బలే కోపం వొచ్చింది. సంగీతా, ఆమె తండ్రీ ఈ జీవితసినిమా చివరి రీల్లో ఎలాగ తనని క్షమ వేడుతారో అతనికి తెలుసును. "పొరపాట్లు ఎవరైనా చేస్తారు మామయ్యా! కాని, క్షమించడం దైవత్వం. మనం అన్నీ మరిచిపోదాం" అంటూ సంగీతని దగ్గరగా తీసుకుని, గెడ్డం కింద వేలుపెట్టి, వొంచిన ఆమె తలని ఎత్తే సీను మురళి చాలాసార్లు రిహార్సల్ చేసుకున్నాడు. మాలిని కనిపించేక ఆ సీను కాన్సిల్ చేశాడు.

ఎర్ర లైటు. కారు ఆపి క్లచ్‌మీద పాదం గట్టిగా నొక్కి— మురళి తనకీ మాలినికి వాళ్ల ఇంట్లో పెళ్లచూపుల నాడు జరిగినది నెమరువేసుకున్నాడు.

ఇల్లూ, అక్కడ తాండవిస్తోన్న దరిద్రం చూడగానే ముందు చాలా ఆశాభంగం కలిగింది మురళికి. ఆమె దివ్యభవనంలో ఉండాల్సిన మనిషి. శరీరం అందాన్నిబట్టి ఆత్మ సౌందర్యాన్నీ అంతస్తునీ ఊహించుకునే మన స్తత్వంనించి బయటపడిన మనిషి కాదు మురళి. ఆ బల్ల కుర్చీ, తన వాళ్లకి వేసిన చిరిగిన చాపా అన్నీ అతనికి కొంచెంసేపు చాలా నిరుత్సాహాన్ని కలుగజేశాయి. ఉద్యోగం చేస్తోన్న అందమైన అమ్మాయి ఉండే పరిసరాలని మురళి వేరే విధంగా ఊహించుకున్నాడు. తనవాళ్లూ, విధేయతతో వొంకర్లుపోతోన్న ఆమె తల్లితండ్రులూ ఏదో మాట్లాడుకుంటున్నారు. అవేమీ అతని చెవిలో పడలేదు. ఈ ఆశాభంగంతోనూ, అనుకోకుండా పెళ్లికొడుకుగా వొచ్చిన తనని చూసిన మాలిని ముఖం ఎలాగ ఉంటుందనే ఆలోచనతోనూ అతను మరేమీ విని ఆకళింపు చేసుకునే స్థితిలోలేడు. మాలినిని మరోసారి చూడడమే అతనికి ఆనందం కలిగించే ఆలోచన. ఈ మురికి బీదతనంలో రాబోయే ఆ ఆనందం అతనికి బురదలో పద్మంలాగ కనిపించింది. మాలినికి కూడా ఆ ఉపమానమే అన్వయించాడు మురళి.

"ఏమిరా?— పిల్లని చూడాలా?" అన్నాడు నాన్న.

"ఏమిటీ?" అన్నాడు మురళి. నాన్న చండశాసనుడు. అప్పటికే వృధా అయిన డబ్బుని గురించి బయలుదేరే ముందు పెద్ద ఉపన్యాసం ఇచ్చేడాయన. చివరికి మిగిలినది ఒక డ్రైవింగ్‌లైసెన్సు మాత్రమేనని వాపోయాడు.

"ఏమీ వినలేదన్నమాట!— వాళ్లు కట్నం ఇచ్చుకోలేరుట. పదివేలు కాదు గదా అయిదు కూడా వేళ్ళ తప్ప ఏమీ లేదుట.... పిల్లని చూడాలా అని అడుగుతున్నాను. ఏమిటి ఆలోచిస్తున్నావూ?" అన్నాడాయన. సహజంగానే ఆయన గొంతుక పరుషంగా ఉంటుంది.

"చూద్దాం" అన్నాడు మురళి. అమ్మాయిని చూడగానే ఆ అందంలో ఆయన మనస్సు కరిగిపోతుందని అతననుకున్నాడు. డబ్బు విషయంలో తండ్రి అంతగా మురళి ఆశాభంగం చెందలేదు. అదీకాక ఈ అమ్మాయి సినిమాలో ఇవాళో రేపో తప్పకుండా చేరి తీరుతుంది.... పెళ్లి అయాక పిల్లలు పుట్టకుండా జాగ్రత్తపడాలి.... తనమాట వినేలాగా, ఇంకెవరి మాటా వినకుండానూ కట్టుదిట్టం చేసుకోవాలి....

మాలిని అతన్ని చూడగానే అందమైన పెద్ద కళ్లని ఇంకా పెద్దవి చేసుకుని క్షణమాత్రం చూసింది. ఆ క్షణంలోనూ, తరువాత ఆమె కళ్లలోనూ, ముఖంలోనూ సంతోషం చూసి చాలా గర్వపడ్డాడు మురళి. తన పర్సనాలిటీ మీద అతనికి నమ్మిక ఇంకా హెచ్చిపోయింది.

వాళ్ళిచ్చిన కాఫీ తాగి, పకోడీలు తిని, "ఆలోచించి చెప్తాం" అన్నారు మురళి తల్లిదండ్రులు. అయిష్టంగా లేచేడు మురళి. మన్మధుడి ఆరో బాణంలాటి చూపు ఒకటి సారించి మాలిని లోపలికి వెళ్ళిపోయింది.

"బంగారంలాటి పిల్ల..... చూశారుగా!" అంది ఆమె తల్లి.

"చూశాం. పిల్ల బాగానే ఉంది.... నలుగురి మధ్య తిరిగే ఉద్యోగం." అంది మురళి తల్లి సీతమ్మ.

"దానికేముంది! ఉద్యోగం చెయ్యాలని దానికి పట్టుదల లేదు. మీరు ముహూర్తం పెట్టగానే మానిపించేస్తాము" అన్నారు వాళ్ళు.

"ముహూర్తాల మాట తరువాత.... మీరేమో బేరా లాడుతున్నారు. పిల్లాడు బి. ఏ. చేస్తున్నాడు. పదివేలంటూ ఇంటి చుట్టూ తిరుగుతున్నారు...." అన్నాడు దశరథ రామయ్య- మురళి తండ్రి.

"వాడికి కారు నడపడం కూడా చేతనవును" అంది సీతమ్మ.

"అవును- మీరు చివరి మాట చెప్తే దాన్నిబట్టి ఆలోచిస్తాం- వాడు ముచ్చటపడుతున్నాడు కనక...."

మాలిని అమ్మా నాన్నా ఏదో గుసగుస లాడుకున్నారు.

"ఉంటే తప్పకుండా ఇచ్చేవాళ్ళం అన్నయ్యగారూ! మిగిలినవాళ్ల పెళ్ళిళ్ళు చేసి చితికిపోయాం...." అంది వాళ్ల అమ్మ.

"అయితే ఏమంటారూ? ఉభయ ఖర్చులూ కూడా మేమే పెట్టుకోవాలని మీ ఉద్దేశమా?" అన్నాడు దశరథరామయ్య వ్యంగ్యంగా.

"మేం అనబోయే మాట మీరే అన్నారు బావగారూ!" అన్నాడు మాలిని తండ్రి.

దశరథరామయ్య ఉరిమి చూశాడు. "మీరు వరసలు కలిపినా, వంగతోట వంగ తోటేనండీ! అయినా, ఇలాటి వ్యవహారాలలో హాస్యాలు పనికిరావు!" అన్నాడు.

"హాస్యం కాదండీ! పద్దెనిమిది నిండేయి దానికి.... ముద్దబంతిలాగ ఉంది. మీరు పెద్దలు. మా దుస్థితి చూసి మీ అమ్మాయి అని అనుకుని ఏర్పాట్లు చేసుకుంటే_"

"పదరా! అలాగ నిలబడతావేం?" అన్నారు దశరథ రామయ్యగారు. బరువుగా అడుగులు వేసి బయటికి నడిచాడు మురళి. ఇంక ఆ పెళ్లి జరగదని అతనికి తెలుసును. సినిమాల్లోలాగ నాన్నని ఎదిరించి చేసుకుంటే తాను పడే పాట్లూ అతనికి తెలుసును,

ఇంటికి చేరేక దశరథరామయ్య రానూ పోనూ అయిన రిక్షాఖర్చులు లెక్కచూసి రుసరుసలాడేడు. "ఆ నీళ్లకాఫీకోసం ఖర్చు, శ్రమాను- పిల్ల ఎర్రగా ఉంటే మూర్ఛపోతామనుకున్నారు!_నూటఏభై రూపాయిల ఉద్యోగం చేస్తోంది. ఎలాటి మనిషో ఏమో!" అన్నారు.

"కాని.... మంచి పిల్లలాగే ఉంది నాన్నా! లేని వాళ్లయినా...." అని నాన్చేడు మురళి.

"వాళ్లకి ఆస్తి ఏమీ లేదురా ఇడియట్! నీకు మెదడు లేదు! ఇదేం సినిమా అటరా? పో. ఏదైనా ఉద్యోగం చూసుకో. పరీక్ష తగిలేశావు దౌర్భాగ్యుడా! అది మరో ఖర్చు. వెళ్లు" అని కసిరాడు.

ఆ తరవాత మాలినిని చూడడం ఇవాళే.

అరముగ్గిన పండు.

కోరికలు తీరని కోమలి.

తనని మరవలేని తరుణి- ఇది తరుణం.... తనవీ ఆమెవీ కోరికలు తీరే తరుణం.

పచ్చదీపం వెలిగింది. కారు గేరులో పెట్టి, శుభం అనుకున్నాడు మురళి. అద్దంలో ఆమెని చూసే ప్రయత్నం చేసి ఒక సైకిల్‌ని రాసుకుని వెళ్లినంత దగ్గరగా వెళ్లేడు. అంగుళంలో ప్రమాదం తప్పింది.

కొంచెం భయపడ్డాడు మురళి. ఇలాంటి ఏక్సిడెంట్లు చేస్తే వెంటనే ఉద్యోగం తీసేస్తారు. అంచేత జాగ్రత్తగా ఉండాలి. మాలిని తనని అలాగ నిరుద్యోగిగా చేసి వొదిలి పెడుతుందని కాదు. ఆమె అంత నిశ్శబ్దంగా వెనక సీటులో కూర్చుందంటే తనని గురించి ఆలోచిస్తోందన్నమాట! ఈ సిరీ, సంపదా ఎందుకని? ఆ ముసిలివాడితో కాపురం కన్న కారు డ్రైవరైతేనేం- హాయిగా, తియ్యగా పేదరికంలోనే స్వర్గం- అలాగ ఆలోచిస్తో ఉంటుంది!

కారు ఇల్లు చేరింది.

పార్వతి పరుగుతో వొచ్చింది.

"అయ్యగారు- బాగానే ఉన్నారా అమ్మా!- నన్ను అడిగారా?" అంది. దానికి వాసుదేవరావు మీద విపరీతమైన అభిమానం.

"పిల్లలు వొచ్చారా?" అంది మాలిని.

"లేదమ్మా! తొమ్మిదికి వొస్తారు. ఆ దొరసాని చూసు కుంటుందిగా!" అంది పార్వతి. గవర్నెస్ అంటే దానికి కోపమూ గౌరవమూ కూడా ఉన్నాయి.

మాలిని ఆలోచిస్తూ లోపలికి నడిచింది. ఆమె మురళిని గురించి ఆలోచనలో ఉంది. ఉదయం అతన్ని గమనించింది

కాని సాయంత్రం దాకా గుర్తు రాలేదు. అతని ప్రవర్తన ఎందుకు అలాగ ఉందో ఆమె గ్రహించింది.

స్నానం చేసి, బట్టలు మార్చుకుని వొచ్చి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది.

"డ్రయివర్‌ని పిలూ" అంది పార్వతితో. మురళి చాలా ఆనందంగా వొచ్చేడు. ఠీవిగా నిలబడి ఎక్కడ కూర్చోడం అని చూశాడు. తన కలలు నిజమయే నిద్రాసమయం వొచ్చినట్టు ఉంది.

"ఎన్నాళ్ళయింది ఉద్యోగంలో చేరి?" అంది మాలిని నెమ్మదిగా.

"ఆర్నెల్లు.... అప్పుడు అనుకున్న ఉద్యోగం రాలేదు. ఇదీ బాగానే ఉంది...."

"పెళ్లి కాలేదా?"

"లేదు."

"ఏం? పదివేలూ ఎవరూ ఇవ్వలేదా?" అంది మాలిని చిన్న నవ్వుతో.

"మరెవరినీ చేసుకోవాలనిపించలేదు— ఆ తరువాత.."

"ఇలాటి ఉద్యోగం బాగుందా?" అంది అదే నవ్వు ముఖంతో.

"టెంపరరీగా చేస్తున్నాను. బేంక్ ఆఫీసరుకీ, అయ్యేయస్‌కీ కడుతున్నాను— బి.ఏ. పూర్తిచేశాను" అంటూ కూర్చున్నాడు. నిలబడి ఆమెతో మాట్లాడడం అవమానంగా ఉంది..

"బాగా చదివి పాసవాలంటే ఇలాగ ప్రైము వేస్టు చెయ్యడం మంచిది కాదు– ఇప్పటికే నిలబడ్డానికి కూడా శక్తి లేనంత అలసటగా ఉంది కదా! రేపు వెళ్ళి రావాల్సినది తీసుకుని త్వరగా అయ్యేయస్ అయిపోతే అప్పుడు తీరిగ్గా వొచ్చి ఇలాగ కూర్చోవొచ్చును. గుడ్‌నైట్?"

మురళి ఆశ్చర్యపడ్డాడు. "మాలినీ, నేను...." అని ఏదో అనబోయాడు.

"ఆ మాటలు నాకు తెలుసును. మీ పేరు జ్ఞాపకం లేదు. కాని, కథ మరిచిపోలేదు. గో. రేపు మేనేజరు అన్నీ పూర్తిచేస్తాడు. కారు అక్కడే ఉండనీ...."

మురళి ఏదో అనబోయాడు.

"ఉఁ"అన్నాడు పోర్కా..కర్కశంగా అల్సేషియన్ ఉరిమిచూస్తోంది.

మురళి నీరసంగా బయటికి వెడుతోంటే పిల్లల్ని తీసుకుని గవర్నెస్ వొచ్చింది. అరుణ్, కిరణ్ ఆమెని పెనవేసుకున్నారు.

ఆమె మనసంతా ఆనందం. జీవనరాగం. తనకి ఇది చాలు!

పదినిమిషాలు ఆడుకుని వాళ్లిద్దరూ వెళ్లిపోయారు.

మాలినికి మురళి జ్ఞాపకం వొచ్చాడు.

అతనిమీద ఒకప్పుడు పెట్టుకున్న ఆశలు జ్ఞాపకం వొచ్చాయి. ఆ హోటల్లో ఆ సినిమావాళ్లని చూడడానికి వెళ్లినప్పుడు అతన్ని చూసి ఎంతగా మురిసిపోయింది! అతనితో మాటలాడాలని కోరిక. కాని, అందరూ ఏమనుకుంటారోనని భయం. అందరి మాటా వదిలి, అతనే తనని నిరాదరిస్తాడని సంకోచం. అతనికి అతనే వొచ్చి మర్యాదగా పలకరించినప్పుడు ఎంత తియ్యటి అనుభూతిలాటిది కలిగింది!

సినిమా ప్రొడ్యూసరు తన షరతులు చాలా స్పష్టంగా బయటపెట్టేడు. మాలిని అందాన్ని చాలా వివరాలతో పొగిడాడు. నటన మాట తరవాత చూసుకుందాము.... రాత్రి వొస్తే కొన్ని వివరాల పరిష్కారం చేద్దాం అన్నాడు. చూడగానే వాంతి వొచ్చేలాగ ఉన్నాడు అతను. దానికితోడు ఆ చూపులూ మాటలూను!

ఆశతో వెళ్లలేదు మాలిని. అవమానంతో తిరిగి వొచ్చింది. అప్పటికి ఎవర్నూ తనని అంతగా, సూటిగా, అలా అమర్యాద చెయ్యలేదు. ఈనాటికీ మాలినికి జ్ఞాపకం— విసురుగా బయటికి వొచ్చి ఇంటికి నడిచాక ఆమెకి కోపం, ఆశాభంగం పూర్తిగా తగ్గిపోయాయి. మురళిని కలవడమే ఒక మంచి ఫలితంగా ఆమె భావించింది. అతను మళ్లీ వొస్తాడని తెలుసును. మళ్లీ మళ్లీ వొస్తాడని తెలుసును. అది చాలు....

చాలాకాలం అతను రాలేదు.

పెళ్లిచూపులంటే, సరేనంది. అమ్మా నాన్నా తొందర పడుతున్నారు. 'ఎవడో దీన్ని ఎగరేసుకుపోయి మన పరువూ ప్రతిష్ఠా గంగపాలు చెయ్యకుండానే' ఎవడో ఒకడికి కట్టెయ్యాలి అని అమ్మ. వాళ్లకి నిజానికి పరువూ లేదు. ప్రతిష్ఠా లేదు. మరో కప్పు కాఫీకి డబ్బుల్లేవు. తాను తెస్తోన్న చిన్నజీతం గుమ్మంలోనే తీసుకుని ఖర్చు పెట్టకపోతే వాళ్లిద్దరికీ రెండోపూట తిండిలేదు. సాయంత్రం పకోడీ పొట్లం లేదు. ఉందని వాళ్ల నమ్మకం.

అతనే పెళ్లిచూపులకి వొచ్చాడని గమనించగానే జీవితంలో అప్పటికి అనుభవించని ఆనందం వొచ్చింది మాలినికి. కార్యశూరుడు— తిన్నగా ఈ లాంఛనం ముగించడానికే వొచ్చాడు అని మురిసిపోయింది. ఆలశ్యం చెయ్యకుండా ముహూర్తం పెట్టించమని చెప్పాలని కూడా అనుకుంది. కాని........

సినిమావాళ్ల 'కటవుట్'లాగ ఆ మనిషికి విగ్రహమే కాని లోపల మరేమీ లేదని తెలిసిపోయాక, వాళ్ల మాటలు

వీని చిన్నబుచ్చుకుని కలలన్నీ కరిగిపోయి ఎంత ఏడిచింది తాను! కాని, కన్నీళ్ళు రాకుండా ఏడిచింది. ఆ ఇల్లు చిన్నది. మనుషులు చిన్నవాళ్ళు. వాళ్ల మనసులు ఇంకా చిన్నవి. పైకి ఏడిస్తే వాళ్ళు నవ్వుతారు.

మళ్లీ మురళీ కనిపించలేదు.

ఇవేళదాకా.

లోకం తెలిసిన మనిషి కనక అతని మనసులో ఏమి ఉందో త్వరగానే ఊహించుకోగలిగింది మాలిని. ఈరోజు ఇంటిదగ్గర బయలుదేరేటప్పటి అణకువా విధేయతా తిరిగి వొచ్చేటప్పుడు ఎందుకు లేవో ఆమెకి శ్రమపడకుండానే అర్థమయింది.

తాను ఆ వేడికి కరిగిపోతానని మాలినికి అంత భయం లేదు.

కాని ఆ మనిషి ఆలోచన! ఎంత త్వరగా తన అహంకారం చూపించగలిగాడు! ఎంత స్పష్టంగా! అది మాలిని ఆత్మగౌరవం మీద దెబ్బకొట్టింది. మురళీ ఈ పని రెండో సారి చేశాడు.

రేపు ఉదయం మదన్‌కి టెలిఫోను చెయ్యాలి. వాసుదేవరావుగారు లేనప్పుడు వ్యవహారాలన్నీ అతనే చూసుకుంటాడు. కాగితాలు సంతకానికి పంపుతాడు. అతను స్వయంగా వొస్తే సెక్రటరీని కూడా తీసుకుని వొస్తాడు. అంత మర్యాద అతనిది. అణుమాత్రమైనా తన పరిధినించి బయటికి రాడు. అన్నీ విశదీకరించి చెప్పి సంతకాలు తీసుకుంటాడు. అమెరికాలోనే మేనేజిమెంటు ఎక్స్పర్ట్ అనిపించుకుని, అంత స్మార్ట్‌గా ఉన్న మనిషి, వాసుదేవరావుకి ప్రాణం. అయినా అతని మర్యాదా, గౌరవం....

మాలినికి నిద్రవొచ్చింది.

భర్తకి ఆరోగ్యం బాగుపడాలని ప్రార్థన చేసుకుని ఆమె నిద్రపోయింది. కలలు లేని నిద్ర.

## 2

మర్నాడు మదన్‌కి టెలిఫోన్ చేసి అవసరమైనంత వరకూ అతనికి చెప్పింది. మదన్ ఆమెకి కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెప్పి మురళీని ఆరోజే పంపిస్తానన్నాడు. ఈ సారి సరిఅయిన మనిషిని చూసి పంపుతానన్నాడు. మాటలో కూడా అతనంత వినయంగా ఉండడం మాలినికి కొంత ఇబ్బంది కలుగజేసింది. వాటా లేదు గాని ఆ రెండు కంపెనీలూ ఈ సంవత్సరం నించీ నడుపుతున్నది అతనే.

ఆ ఉదంతం అంతా పూర్తిగా మరిచిపోయి రోజంతా అరుణ్, కిరణ్‌లతో గడిపింది మాలిని. వాళ్లని ఒకసారి తండ్రి దగ్గరకి తీసికెడితే అయనకి కొంత మనశ్శాంతి ఉంటుందని చాలాసార్లు మాలిని అనుకుంది. కాని వాళ్లు మరీ చిన్నవాళ్లు. ఆ అవతారంలో తండ్రిని చూసి వాళ్లు భయపడతారు. వాళ్ల ముఖాలలో బాధ, భయం చూస్తే అయనికి ఇంకా బాధ. ఈ రెండు ఆలోచనలకు మధ్యా కొట్టుకుంటోంది మాలిని.

"డాడీని చూడాలి మమ్మీ" అన్నాడు ఆ నాలుగోరోజున కిరణ్. పేరుకి వాడే ఆ ఇద్దరిలోనూ పెద్దవాడైనా అతి మెత్తటి మనసు వాడిది. అరుణ్‌లో ప్రేమా ఎక్కువే, కోపమూ ఎక్కువే. కాని సులువుగా బయటపడే తత్వం కాదు వాడిది.

మాలిని వొళ్లో తలపెట్టుకుని ఏవో కబుర్లు చెప్తోన్న కిరణ్ హటాత్తుగా అలాగ అనడం ఆమెకి ఆశ్చర్యం కలిగించింది. ఆ చిన్నవాడి చిన్న కోరిక ఆమెకి ముల్లులాగ గుచ్చుకుంది. "అలాగే కిరణ్!" అంది తొందరగా.

"మనం డాడీని చూస్తే భయపడతామని మమ్మీకి భయం" అన్నాడు అరుణ్ పెద్దవాళ్లు చిన్నవాళ్లతో మాట్లాడుతున్న ధోరణిలో.

తన మనస్సుని చదివినట్టు అన్నాడు వాడు.

అబద్ధం ఆడాలనిపించలేదు ఆమెకి. కాని, నిజం చెప్పే పరిస్థితీ కాదు...

కిరణ్ ఆమె మొఖంలోకి ఆశగా చూశాడు. మాలిని కష్టంతో కన్నీళ్లని ఆపుకుంది. ప్రేమించడం అంటే ఏమిటో ఆమెకి తెలుసును. ఈ ఇద్దరికీ, వాసుదేవరావుకీ మధ్యన ఎంత ప్రేమ ఉందో ఆమెకి తెలుసును. అతి నిర్మలమైన ఆ ప్రేమ ఆమె అంతరాంతరాలలోని దేనినో స్పందింపజేస్తుంది. అందుకే ఆ కన్నీళ్లు. కాని ఆమెకి వీళ్లిద్దరూ అంటే ప్రాణంకన్నా తీపి. అందుకే ఆ కన్నీళ్లని దాచుకోవడం.

"అలాగే కిరణ్! రేపో ఎల్లుండో మిమ్మల్ని తీసికెడతాను" అంది.

"నిజంగా!" అన్నాడు అరుణ్.

"మమ్మీ అబద్ధం చెప్పదు" అన్నాడు కిరణ్.

"చదువుకి వేళ అయింది- మళ్లీ నిద్ర ఆలశ్యం అవుతుంది" అంటూ గవర్నెస్ రావడం మాలినిని రక్షించింది. ఎనిమిదిన్నరనించి తొమ్మిదిన్నరదాకా చదువూ, హోంవర్కూ, ఆ తరవాత నిద్రా వాళ్ళ కార్యక్రమాలు. వాటిని అధిగమించడం మాలిని చెయ్యని పని. ఆ సాయంత్రం నాలుగునించి ఏడుదాకా ఆమె వాసుదేవరావుతో ఉంది. ఎంచాతనో, మామూలుకన్నా ఆయనకి ఈరోజు సెడేషన్ తక్కువ ఇచ్చారు. ఎక్కువ మాటలాడకపోయినా, ఆమెని

దగ్గరగా కూర్చోబెట్టుకుని చాలాసేపు ఆమెని చూస్తూ, మధ్య మధ్య ఏమేమిటో చెప్తూ కాలం గడిపాడు వాసుదేవరావు. డాక్టరుని కలుసుకుని పరిస్థితి ఎలాగ ఉందో అడుగుదామని అనుకుంది మాలిని. కాని ఆయన వెళ్ళిపోయారు. రేపు ఉదయం వెళ్ళి కలవాలి అని నిశ్చయించుకుంది ఆమె. కాని, అవీ సందేహంగానే. అతనికి ఏదో కొంత మెరుగుపడినట్టు ఆమె ఆశ. కాని ఆ మాట ఆశగానైనా మిగలకుండా జవాబు వస్తే? ఆశలమీదనే సాగింది తన జీవితం... మొదటి ఆశ మురళిమీద. కొన్ని నెలల తరవాత ఆ ఆశ ఒక పెద్ద మంటలో కరిగిపోయేవరకూ ఎన్ని తియ్యటి కలలు! అ తరవాత....

కాని ఈ ఆశని పెరగనివ్వదలచలేదు మాలిని.

ఆ ఆలోచనలోనే ఆమె నిద్రపోయింది.

ఎంత రాత్రి అయిందో తెలీదు. అందులో ఏదో కల. అంతా అస్పష్టంగా ఉంది. కాని తాను ఏదో శిఖరంమీద ఉన్నట్టు కొండ కిందని వాసుదేవరావు నిలబడి మీదికి రావ డానికి నిష్ప్రయోజనమైన ప్రయత్నంచేస్తూన్నట్టూ ఆ కలలో భాగం. తాను దిగాలని ప్రయత్నం చేస్తోంటే చీరకొంగు పట్టుకుని ఎవరో లాగుతున్నట్టు ఉంది.. అమ్మా! మమ్మీ! అంటూ.

కళ్లు తెరిచింది.

అరుణ్. నిజంగానే పిలుస్తున్నాడు.

ఒక్కసారి లేచి కూర్చుని, బెడ్‌పక్కన ఉన్న దీపం వెలిగించి, వాడిని దగ్గరగా తీసుకుని "ఏమిటిరా?" అంది.

వాడేమీ చెప్పలేకపోయాడు. కాని వొళ్ళు వెచ్చగా ఉంది. మాలిని వాడిని పొదివి పట్టుకుని, "తలనొప్పా?" అంది నుదురు రాస్తూ.

"అవును. బాగాలేదు" అన్నాడు.

గడియారం చూసింది. నాలుగైంది.

"నా దగ్గర పడుకో. పొద్దుటే డాక్టరుకి చూపిస్తాను" అంది మాలిని.

"నేను- హాస్పిటల్‌లో ఉండను" అన్నాడు వాడు.

"వొద్దులే. డాక్టరు వొచ్చి చూసి మందులిస్తారు" అంది ఆమె.

అరుణ్ ఆమె గుండెలమీద చెయ్యి వేసుకుని పడు కున్నాడు. బాగా జ్వరంగా ఉన్నట్టు వాడి వొంటి వేడినిబట్టి తెలుస్తూంది. ఆమెకి నిద్ర మళ్ళీ రాలేదు. పది నిమిషాల తరవాత కిరణ్‌కూడా వచ్చి ఆమె దగ్గర పడుకున్నాడు. ఏమీ మాటలాడలేదు. పక్కన పడుకున్నాడు. అంతే.

పిల్లలిద్దరూ నిద్రపోయారు.

ఆమెకి వాసుదేవరావుమీద ఆలోచనలు పోయాయి. ఆయన త్వరగా ఇంటికి వొస్తే బాగుండుననిపించింది. వాళ్లిద్దరూ తనమీద సంపూర్ణమైన నమ్మకం పెట్టుకోవడం ఆమెకి పెద్ద భారం అయిపోయింది- మొయ్యలేనంత బరువు. ఆయన లేకపోతే....

ఆమెకి దుఃఖం వొచ్చేసింది.

తనని బురదలోనించి తీసి బూరుగు పరుపుమీద పడుకోబెట్టిన మనిషి. ఆయన మట్టిలో కలిసిపోతే అన్ని బాధలూ అలా ఉంచి, ఈ చిన్నవాళ్లకి ఎలా సమాధానం చెప్పడం?

కళ్ళు తుడుచుకుని అరుణ్ చేతులని తప్పించుకుని త్వరగా వెళ్ళి కాలకృత్యాలు ముగించుకుని, స్నానంచేసి, పూజచేసివొచ్చి పిల్లల్ని లేపింది. ఉదయం అరయింది. ఇద్దరూ అదమరచి నిద్రపోతున్నారు. కాని, అరుగంటలకి లేవడం వాళ్ళ నియమాలలో ఒకటి.

చిన్నవాడి జ్వరం అలాగే ఉంది.

దగ్గర నిలబడి పట్టుకుని ముఖం కడిగి వేడిపాలు తెచ్చి ఇచ్చి మళ్ళీ వాడిని పడుకోబెట్టి డాక్టరుకి టెలిఫోన్ చేసింది.

ఆయన ఏదో అర్జంటు కేసు ఉందని హాస్పిటల్‌కి వెళ్ళిపోయాడుట. ఆయన భార్య కమలకి మాలిని బాగా తెలుసును. వివరా లడిగి, "మా ఇంటిపక్కనే మరో డాక్టరు ఉన్నాడు. అరగంటలో పంపుతాను- మీరు గాభరా పడకండి" అంది.

కాఫీ తాగుతూ డాక్టర్‌కోసం ఎదురుచూస్తూ కూర్చుంది మాలిని. కిరణ్ కాలుగాలిన పిల్లిలాగ అటూ ఇటూ తిరుగు తున్నాడు.

ఎనిమిది అవుతూంటే వొచ్చాడు డాక్టర్ శేఖర్.

పార్వతి అతన్ని గదిలోకి తీసుకునిరాగానే, "మీరా!" అనబోయి, మాలిని ఆగిపోయింది. శేఖర్ ఆమెని క్షణ మాత్రం పరిశీలించి, "ఈ అబ్బాయికేనా జ్వరం?" అంటూ అరుణ్ పక్కన కూర్చున్నాడు.

నాలుగైదు నిమిషాలు చాలా నిశితంగా పరీక్షచేసి మందులు రాసి ఇచ్చి, "ఈ ఇంజక్షన్ ఇస్తే మంచిది.... వెంటనే తెస్తే నేను ఇస్తాను. లేకపోతే...." అన్నాడు లేచి నిలబడి.

"డ్రయివర్‌ని పంపుతానమ్మా" అంది పార్వతి.

"అలాగ చెయ్యి" అంది మాలిని ప్రిస్క్రిప్షన్ ఆమె చేతికి ఇస్తూ.

డాక్టరుని రమ్మని డ్రాయింగ్‌రూమ్‌లో కూర్చుని, "ఏమిటి వాడికి? జ్వరం ఎందుకొచ్చింది?" అంది మాలిని. ఆమె గొంతుకలో ఏమి ఉన్నా బయటికి తెలియకుండా జాగ్రత్తపడింది.

"ఏమీ లేదు- చాలా మామూలు జ్వరం. మందివ్వక పోయినా రేపటికి అది తగ్గిపోతుంది.... ఏమీ భయపడవొద్దు" అన్నాడు శేఖర్ కొంచం ధైర్యం చెప్తోన్నట్టు....

"మరి ఈ మందులు...."

"మరో రెండుమూడు గంటల్లో నార్మల్‌కి తెస్తాయి. జాగ్రత్త కోసం ఇంజక్షన్ కూడా రాశాను. మీ అబ్బాయి- సారీ. కాదని నాకు తెలుసును" అన్నాడు శేఖర్.

"వాడు నా చిన్నకొడుకు- పెద్దవాడిని కూడా చూశా రుగా!" అంది మాలిని.

"ఓ!.... సారీ. మీరు పెళ్లిచేసుకున్నారని విన్నాను.. కాని, వివరాలు నాకు తెలియలేదు. తెలుసుకునే ప్రయత్నమూ చెయ్యలేదు...." అన్నాడు శేఖర్. ఏమనాలో అతనికే తెలియడంలేదు. అ మనిషి త్వరగా వొస్తే ఇంజక్షన్ ఇచ్చి వెళ్లిపోవాలని ఉంది అతనికి. ఇంటికి వెళ్లేక పంకజానికి అన్ని వివరాలూ చెప్పాలి. అక్కడికి వొచ్చిన పేషెంట్ల వివరాలు స్వయంగా చూసి తెలుసుకుంటుంది ఆమె. బయటికి వెడితే ఎక్కడ? ఎవరు? మొదలు అన్ని వివరాలూ చెప్పాలి. చాలా అనుమానం మనిషి. వొచ్చే కొంచెం రాబడే చాలడంలేదు. ఒకటిరెండు ప్రయివేటు హాస్పిటల్స్‌లో పార్ట్ టైమ్ పనికి ప్రయత్నిద్దామనుకుంటే పంకజం ఒప్పుకోలేదు. ఆమెని ఎదిరించే శక్తి, ధైర్యం తనకి లేవు. ఆ ప్రయత్నాలు చేసి చిత్తుగా ఓడిపోయిన మాట వివరంగా అతనికి జ్ఞాపకం ఉంది. ఆమెకి ఆస్తి ఉంది కనక ఫరవాలేదు. కాని, అలాగ ఆధారపడడం అతనికి ముల్లుగుచ్చుకున్నట్టు ఉంది.

మాలిని కొంచెం ఆగి, "మీరు నన్ను గురించి తెలుసుకునే ప్రయత్నం చెయ్యరనే అనుకున్నాను-ఆ తరవాత మీరు పెళ్లిచేసుకున్నారని కూడా విన్నాను" అంది.

"అవును" అన్నాడు శేఖర్.

పార్వతి కాఫీ తెచ్చింది. మాట్లాడకుండా తాగుతూ శేఖర్ మాలినిని గమనించాడు. అయిదేళ్ల కిందట మాలిని లాటి సౌందర్యవతి ఉండదని అతననుకున్నాడు. ఇప్పుడు ఆమెకి ఇరవైఅరు వయసు ఉండాలి. అప్పటి కన్నా బాగుంది....

"ఇంజక్షన్ రాలేదా?" అన్నాడు శేఖర్. ఆపుకోలేని జ్వరంలాగ అతనిలో ఆలోచనల వేడి ఎక్కువ అవుతోంది.

పార్వతి బయటికి వెళ్లింది. "మీకు తొందరగా ఉంటే వెళ్లండి- మరెవరినైనా పిలుస్తాను" అందిమాలిని.

"మరో అయిదునిమిషాలు చూస్తాను.... మీ వారు- హాస్పిటల్లో ఉన్నారు కదా?" అన్నాడు శేఖర్ కాఫీ తాగడం ముగించి.

"అవును...."

"ఆయన్ని- నేను చూడలేదు" అన్నాడు శేఖర్.

"అవును.... వాసుదేవరావుగారితో మీకు పని ఏమీ లేదుగా!.... అదిగో. ఆయన ఫొటో" అంది మాలిని తల ఎత్తి ఫొటో చూపిస్తూ.

శేఖర్ చాలా ఆశ్చర్యపడ్డాడు. మాలినిని చూసినప్పటి ఆశ్చర్యం కన్న చాలా ఎక్కువ. వాసుదేవరావుకి ఏభై నిండి ఉండాలి- ఆ ఫొటో తీసేనాటికే.

"ఆయనా?" అన్నాడు ఆపుకోలేక.

"ఏం? మీకు తెలుసునా?" అంది మాలిని.

"తెలీదు. కాని...." అని మాట్లాడకుండా ఉండి పోయాడు శేఖర్. పంకజానికి ఏమిటి చెప్పాలోనని అతను తీవ్రంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. కాని, ఎదురుగా మాలిని అతన్ని ఆలోచించనివ్వలేదు. ఆమెలో దాచి ఉంచిన అందాలన్నీ బయటికి వొచ్చినట్టు ఉన్నాయి. ముసలి మనిషిని కట్టుకున్న విచారం ఏమీ లేదు. అనుకోకుండానే అతను పంకజాన్ని మాలినితో సరిపోల్చి చూశాడు. ఒకటి చీకటి, ఒకటి వెన్నెల. వాటికి పోలిక ఏమిటి ?

ఈమె చుట్టూ సిరి ఉంది.... అంతా ఖరీదైన వాతావరణం. ఆమె మెడలోనూ, చెవులకీ, చేతులమీదా, ఖరీదైన వజ్రాలు....

శేఖర్‌కి కొంత ఊరట కలిగింది.

ఈమె వయసు మళ్లిన ఆ మనిషిని ప్రేమకోసం చేసుకోలేదు- డబ్బుకోసం చేసుకుంది.

ఆమెని చూసినకొద్దీ అతనిలో కోరిక ఎక్కువ అవసాగింది.. ఇన్నాళ్లూ అతను మాలినిని గురించి అంతగా ఆలోచించలేదు. ఆ చివరిరోజు తరవాత కొంతకాలం శేఖర్ ఆమెని పదేపదే తలుచుకుని బాధపడేవాడు. కాని, క్రమంగా అతను మాలినిని దాదాపు మరిచేపోయాడు. పంకజం తన జీవితంలోకి వచ్చాక అతని ఆలోచనల్లోకి మాలిని ఇంకా తక్కువగా వొచ్చేది. అతను ఎక్కువగా ఆలోచించుకో డానికి సమయం గాని అవకాశం గాని ఇచ్చే మనిషి కాదు. పంకజం. బంగారు గొలుసులతో అతన్ని కట్టి కట్టుకుంది. తరవాత అది బంగారపు పూత మాత్రమేనని తెలిసిపోయినా,, గొలుసులు బలంగానే ఉండిపోయాయి. రకరకాల ఆయుధాల ప్రయోగంతో ఆమె అతన్ని ఒక నీడగా చేసుకుంది.

బయట కారు చప్పుడయింది.

ఒక్కసారి లేచి మాలిని బయటికి వెళ్ళింది. తొందరగా నడిచినా ఆ నడకలో వెనకటి లావణ్యంతోబాటు ఒక కొత్త ఠీవి కూడా కలిసినట్టు ఉంది.

ఇంజక్షన్ తెచ్చి శేఖర్‌కి ఇచ్చి, "పదండి" అంది.

పార్వతిగూడా వెనకాలే వొచ్చింది.

బేగ్‌లోనుంచి డిస్పోజబుల్ సిరంజి తీసి ఇంజక్షన్ ఇచ్చి ఇంక తప్పదన్నట్టు బయలుదేరేడు శేఖర్. అతనికి వెళ్ళాలని లేదు. వెళ్ళిపోవాలని లేదు. ఏమయినా సరే, ఆ పాత తియ్యటి జ్ఞాపకాల కలలని మళ్ళీ నిజం చేసుకోవాలని ఉంది. పంకజం అంటే భయం వెయ్యలేదు. అదొక చీకటి. ఈ వెన్నెలలో కరిగిపోతుంది. ఈ కాంతిని చూసి పారిపోతుంది.

కాని...

మాలిని మనసులో ఏముంది?

ప్రయత్నం చేసి మళ్ళీ ఒకసారి ఆమె ముఖంలోకి చూశాడు శేఖర్. వాడిపోబోతున్న కమలంలాగ ఉంది ఆ ముఖం.

దానికీ అతనికి కారణం తెలుసును.... ఆ రోజుల మధురక్షణాలు తానైతే మరిచిపోయాడు గాని ఆమె ఎలాగ మరిచిపోతుంది? ఏ అందమైన యువకుడినో పెళ్ళిచేసుకుని ఉంటే వేరే మాట. కాని, అసలే వార్ధక్యంలో ఉన్న మనిషిని పెళ్ళి చేసుకుంది. ఏం సుఖపడి ఉంటుంది? ఆ మాత్రం మనిషికూడా లేకుండా హాస్పిటల్లో ఉన్నాడు. గుండెజబ్బు అని చెప్పింది పక్కఇంటి పెద్ద డాక్టరుగారి భార్య. ఈ ఒంటరితనంలో మాలిని మనసులో అప్పటి వెచ్చటి అనురాగాలు, ఆ గాఢ శ్వాసలూ, కలలు కాని తియ్యటి క్షణాల కలలూ రాకుండా ఎలాగ ఉంటాయి? ఆమె మనసారా ప్రేమించింది.. చిన్న మాటమీద మాట వొచ్చి పోగొట్టుకున్న శేఖర్ ఆ కలలనిండా, ఆలోచనలనిండా, ఇప్పటి వేడి నిట్టూర్పులనిండా ఉండే ఉంటాడు! తనని చూశాక ఆమెకి ఊపిరి సలపదు. అప్పటి మెడికల్ స్టూడెంటు కాదు- డాక్టరు-

"తీసుకొండి.."

అప్రయత్నంగా తీసుకున్నాడు డాక్టర్ శేఖర్. ఇరవై రూపాయిల నోటు.

గమనించి వెంటనే ఆమెకి తిరిగి ఇవ్వబోయాడు.

మాలిని తీసుకోలేదు. "ఇంటికి వొచ్చి శ్రమ తీసుకున్నందుకు మీ ఫీజయినా ఇవ్వకపోతే ఎలాగ?" అంది.

"మీ ఇంటికి వొచ్చినందుకు నాకేమీ ఇవ్వనక్కర లేదు- మళ్ళీ మిమ్మల్ని చూసిన సంతోషమే చాలు" అన్నాడు.

"సారీ!- దయచేసి అది తీసుకోండి" అంది మాలిని.

"సాయంత్రం ఇవ్వవొచ్చును. అబ్బాయిని చూడడానికి వొస్తాను" అన్నాడు శేఖర్.

"అవసరం ఉండదని మీరే చెప్పేరు!" అంది మాలిని.

"అవును. కాని కొంచెం ఆలోచించాక ఆ జాగ్రత్త అవసరం అనిపించింది. ఆరు గంటలకి వొస్తాను."

మాలిని ఏమీ అనలేదు కాని తల కొంచెం ఊపింది.

శేఖర్ వెళ్ళిపోయాడు.

ఆమె అంగీకారం అతనికి చాలాసంతోషం, ఆనందం కలిగించింది. నిజానికి మాలిని సంగతి అతనికి తెలుసును- ఆ రోజుల్లో కూడా ఏమైనా చెప్తే కాదనే శక్తి ఆమెలో ఉండేది కాదు. అవసరమైతే మరొక్కసారి కొంచెం బలంగా చెప్తే చాలును.

స్కూటరు పార్కు పక్కనించి నడుపుతోంటే కొంతసేపు ఆ పువ్వులచెట్ల మధ్య కూర్చోవాలనీ, ఆనాటి మాలినితో తన ప్రణయంలోని కొన్ని నిమిషాలు నెమరు వేసుకోవాలనీ చాలా బలమైన కోరిక కలిగింది శేఖర్‌కి. కాని, ఇంటిదగ్గర పంకజం తన కోసం చూస్తూ ఉంటుందన్నమాట జ్ఞాపకం తెచ్చుకుని విధిగా ముందుకి సాగేడు. ముందరి గదిలో కూర్చుని, పేషెంట్లెవరూ రాకుండా ఉంటే ఆ జ్ఞాపకాలలో కొంత తీపినైనా ఆస్వాదించవొచ్చు. మాలిని ఈ ఉదయంనించీ మరిచిపోయిన ఒక దూరపు నీడ కాకుండా, సజీవమైన మనిషిగా అంత దగ్గరగా కనిపించి అతని ఆలోచనలని మార్చింది. అదేమాట అతనికి కొత్త బలాన్నీ, ఆశలనీ ఇచ్చింది.

స్కూటర్ స్టేండువేసి లోపలికి వెళ్ళేసరికి పంకజం కాఫీ తాగుతోంది.

"ఏం ఇంతసేపయింది?" అంది టైము చూసుకుంటూ.

"వెళ్ళేక పని చేసి రావాలిగా!- మూడూ మూడూ ఆరు కిలోమీటర్ల దూరం ఒకటి" అన్నాడు. ఆమె మీద విసుగుని దూరంమీదకి నెట్టేస్తూ. దూరంగా ఉన్న పంకజం వేరు. దగ్గరగా వేరు.

"ఎంత ఇచ్చారు?" అంది పంకజం చెయ్యి జాపి. అతను ఎవరి ఇంటికి వెళ్ళేడో ఆమెకి తెలుసును.

అనిష్టంగా జేబులోనించి నోటుతీసి ఆమెకి ఇచ్చాడు శేఖర్. డబ్బుకోసం కాదు. ఆ నోటుమీద అతనికి ఏదో మమతలాంటిది కలిగింది. కాని అది సూచనామాత్రంగానైనా తెలిస్తే....

"ఇంతేనా?" అంది పంకజం నోటుని పరిశీలిస్తూ.

"అంతే...."

"మరో అయిదిస్తే ఏమో! పెద్దవాళ్లకి దర్జాలన్నీ పుచ్చుకునే దగ్గరే కాని ఇచ్చేదగ్గర కావు.... కానివ్వండి. నాలుగుసార్లు వెడితే సరి" అంది పంకజం. టేబిల్‌మీద ఫ్లాస్కులోనించి కాఫీ పోసి గ్లాసు అతనికి ఇచ్చింది. వొద్దనాలనిపించినా శేఖర్ మాట్లాడకుండా తీసుకున్నాడు. మాలినికి దగ్గరగా కూర్చుని కాఫీ తాగినట్టు లేదు!

"తొమ్మిదికి ఇరవై నిమిషాలు తక్కువ! మీరు బయటికి వెళ్లాలి కదా! వెళ్లిరండి. వొచ్చేటప్పుడు ఇవి పట్టుకుని రండి" అంటూ లిస్టురాసి ఇచ్చింది పంకజం.

సాయంత్రం అక్కడికి వెళ్లేమాట ఒక్కసారి తలుచుకుని మళ్లీ స్కూటర్ ఎక్కాడు శేఖర్.

అతను ఇంటినించి వెళ్లగానే ఉదయపు కార్యక్రమాలన్నీ ముగించి కొంచెంసేపు పూజలో కూర్చుంది మాలిని. ఆ తరవాత నిద్రపోతోన్న అరుణ్ దగ్గర కూర్చుంది. కిరణ్ అనిష్టంగానే బడికి వెళ్లిపోయాడు.

హాస్పిటల్‌కి ఫోన్‌చేసింది. డాక్టర్ స్వామి కోసం అడిగింది. ఆయన ఎమర్జెన్సీ కేసేదో చూస్తున్నారని చెప్పేసరికి మాలిని హడలిపోయింది. వాసుదేవరావు కాదు గదా!

ఆ మాటే అడిగితే, "కాదండీ! నే నిప్పుడే వాసుదేవరావుగారికి మందులిచ్చి వొచ్చాను. ఆయన విశ్రాంతిగా ఉన్నారు. మీరు వర్రీ అవకండి" అని జవాబు వచ్చింది నర్స్ నించి.

ఎందుకో వెంటనే వెళ్లి ఆయనని చూడాలనిపించింది.

"నేను— ఒకసారి వస్తాను" అంది నర్స్‌తో.

"మీ ఇష్టం— ఆయన గాఢమైన నిద్రలో ఉంటారు. సాయంత్రం వొస్తే కొంచెం మాట్లాడవొచ్చును. రావాలని ఉంటే రండి" అంది నర్స్.

ఫోన్ పెట్టేసి వెంటనే వెళ్లనక్కరలేదని నిశ్చయించుకుంది. ఇక్కడ అరుణ్‌కి తాను కావాలి. వాడి నుదుట పట్టాల్సిన చెమటకోసం ఎదురుచూస్తూ మాలిని ఆలోచనల్లో పడింది.

ఉదయం శేఖర్‌ని చూడడం చాలా విచిత్రంగా జరిగింది. స్వామిగారి శ్రీమతి ప్రియంవద అతన్ని పంపడం కాకతాళీయమే కాని, అనివార్యమైన విధి ఏదో అస్పష్టంగా ఆ మనిషి రాకలో కనిపించింది.

అతన్ని మొట్టమొదట కలవడం మాలినికి జ్ఞాపకం ఉంది. అలాటి జ్ఞాపకాలని మనసులో గదుల్లో పెట్టి గట్టిగా తాళం వెయ్యగలిగే శక్తి మాలినికి ఉంది. కావాలనుకున్నప్పుడు మాత్రమే ఆ గదుల తలుపులు తెరుచుకుంటాయి.

ఆ రోజు ఇంట్లో గందరగోళంగా ఉంది. బాగా వర్షంపడి ఇల్లు చాలా చోట్ల కారుతోంది. బిల్లు ఇవ్వలేదని కరెంటు తీసేశారు. ఒక్క కిరసనాయిల్ దీపం వెలుగులో అమ్మ జ్వరంతో మంచంమీద పడుకుని మూలగడం మాలినికి బాగా జ్ఞాపకం ఉంది. ఆవిడకి రెండు రోజులనించి జ్వరం. సిద్ధాంతిగారు ఇచ్చిన మందులూ, హోమియో మాత్రలూ పనిచెయ్యలేదు. హాస్పిటల్‌కి తీసికెడదామంటే రిక్షా ఖర్చులూ, అక్కడి ఖర్చులూ పెట్టాలని కాటోలు నాన్న హాస్పిటల్స్ మీదా డాక్టర్ల మీదా పెద్ద ఉపన్యాసం ఇచ్చి విధివ్రాత మీద వేదాంతం చెప్పి, ఏం జరిగినా ఇంట్లోనే జరుగుతుందనీ, జరగాలనీ, నిర్ణయం చేశాడు.

అప్పుడు పెద్ద అక్క గౌరి ఇంట్లో ఉంది. పురిటికి వొచ్చింది. స్కాలర్‌షిప్ మీదా, ఎరువుతెచ్చుకున్న పుస్తకాల సాయంతోనూ తాను ఇంటర్ చదువుతూంటే వెక్కిరించేది. "నాన్నకి నీ మీద అంత అభిమానం! మమ్మల్ని ఎనిమిదితోనే ఆపినా నిన్నుమాత్రం పెద్ద చదువులకి పంపేడు" అనేది ప్రతిరోజూ.

"అయితే నీకేం?" అంది మాలిని కొన్నాళ్ల తరవాత.

"నాకేం? ఏమీ లేదు. ఎటొచ్చీ అమ్మమీద అభిమానం కొద్దీ నా బాధ. నీ కది తెలీదులే" అంది గౌరి.

"తెలిసి ఏం చేసేది?"

"పెళ్లి చేసుకుని కాపురానికి వెడితే అమ్మకీ నాన్నకీ సుఖం— మగాళ్లకి ఇవేమీ పట్టవు. అందుకే నాన్న బాధపడడు. కాని, కని పెంచేక అమ్మ బాధపడక తప్పదు" అంది నిట్టూరుస్తూ గౌరి.

"పెళ్లి— నేనేం కాదన్లేదుగా!" అంది మాలిని. అప్పటికి ఆమెలో పెళ్లి, ప్రేమ, సంసారం లాటి ఆలోచనలు లేవు. పెళ్లి చేసుకోవాలనీ, వొద్దనీ ఆమె లోలోపల చర్చించలేదు. కాని గౌరికి చెప్పింది నిజమే. అమ్మా నాన్నా ఏమి నిర్ణయించినా ఒప్పుకుని ఉండేది. కట్టుకునేవాడు తనని గొప్పగా సుఖపెడతాడని కాదు. ఇక్కడనించి బయటపడితేనే చాలు అని.

"నువ్వు అలాగ అనవులే!" అంది గౌరి, అక్కడికి మాట తుంచి తన పిల్లల నిద్దరినీ పిలిచి తలలు దువ్వడం మొదలుపెట్టి.

ఆ వర్షపు రోజున గౌరి, "ఏయ్ మాలినీ! అమ్మకి జ్వరం విపరీతంగా ఉంది. వెళ్లి ఎవరైనా డాక్టరుని పిలుచుకు రాకూడదూ?" అంది.

"నేనా?— ఏ డాక్టర్ని?" అంది మాలిని. ఆమెకీ అమ్మని గురించి చాలా ఆందోళనగానే ఉంది.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు

ఆధారపడునవి

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

*

గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భ రక్షక

*

వేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫలరసాయనం

*

ప్రసవానంతర బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

*

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-600 014.

ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్స్ (ఏజన్సీస్)
విజయవాడ - సికిందరాబాద్

"ఏ డాక్టరైనా సరే. నువ్వు పిలిస్తె వొస్తాడు."

మాలినికి అర్థంకాలే దప్పుడు.

"ఫీజు ఇస్తే వొస్తాడు" అంది.

"అక్కర్లేదు.... ఎదురు వీధిలో ఎర్రస్తంభాల ఇంట్లో మెడికల్ కాలేజీవాళ్లు ఉన్నారుట. నువ్వెళ్లి ఎవరి నేనా పిలూ" అంది గౌరి.

"వాళ్లెవరూ రారేమో" అంది మాలిని.

"నువ్వెళ్లు- నీ కెందుకు? నేను చెప్పినట్టు చెయ్యి" అంది గౌరి ఆర్డరులాగ. గొడుగు చేతి కిచ్చింది.

నెత్తిమీద చిరిగిన గొడుగులో కిందామీదా తడిసి నడుస్తూ మాలిని వెళ్లింది. ఆ ఇల్లు తనకీ తెలుసును. వాళ్ల అమ్మాయీ తానూ పదోక్లాసుదాకే చదువుకున్నారు. పదిలో ఆ పిల్ల ఫెయిలైంది. వాళ్ల వాళ్ళు పెళ్లిచేసి పంపేరు.

తలుపు కొడితే ఒక గళ్లలుంగీ అబ్బాయి తలుపు తీసి తనవేపు చూస్తూ నిలబడిపోయాడు. అతని చూపులు వేడిగా గుచ్చుకున్న మాలిని వోణీ భుజాలనిండా కప్పుకుని, "డాక్టరు- ఉన్నారా?" అంది.

అతని వెనకాల మరో ఇద్దరు. అందరూ తననే చూస్తున్నారు. పారిపోవాలనిపించింది మాలినికి. కాని, అక్కడ అమ్మ పరిస్థితి ఆమెని ఆపింది. గళ్లలుంగీ అబ్బాయి చెడ్డవాడిలాగ లేడు. బాగున్నాడు. మంచివాడై ఉంటాడు.

"డాక్టరా?.... నేను హవుస్‌సర్జన్‌ని...." అన్నాడు అతనే.

"మా అమ్మకి జ్వరంగా ఉంది. వొళ్ళు కాలి పోతోంది- మీరు రండి" అంది డాక్టర్లందరూ మందులిచ్చి నయం చేసే వాళ్లేనని.

"వెళ్లవోయ్ డాక్టర్ శేఖర్! ఆపదలో అందమైన అబల ఆక్రోశిస్తూ ఆహ్వానిస్తూంటే అలా ఆలోచిస్తావేం?" అన్నారు వెనకనిలబడ్డ ఇద్దరూను. వాళ్లింకా మూడో సంవత్సరంలోనే ఉన్నారుట. ఇంటి కెడుతూంటే శేఖర్ చెప్పేడు.

ఆ తరవాత వారంరోజులు వరసగా పొద్దుటా సాయంత్రం వొచ్చి శేఖర్ మందులూ ఇంజక్షన్లూ తానే తెచ్చి ఇచ్చి అమ్మకి నయం చేశాడు. హాస్పిటల్ నించి మందులు తెచ్చి ఇచ్చేవాడు. వాటికోసం ప్రతిరోజూ అతను చెప్పిన టైముకి తాను ఆ గదికి వెళ్లేది. వెళ్లగానే కూర్చోబెట్టి కబుర్లు చెప్పేవాడు శేఖర్. తాను వెళ్లడానికి తొందర పడితే ఏదో చిలిపిమాటలు చెప్పి మరిపించేవాడు. "నువ్వింత అందంగా ఉన్నావు- కాస్త చూడనిస్తే అరిగిపోతావా? అందాలు తరిగిపోతాయా?" అనేవాడు. క్రమంగా చనువు చేసుకుని అక్కడా అక్కడా ముట్టుకొనేవాడు. మొదట

మాలినికి అంతగా ఏమీ అనిపించేది కాదు. కాని క్రమంగా ఆ చర్యలలో ఆమెకి ఒక ఆకర్షణ, ఒక భయం కనిపించేది.

అమ్మకి పూర్తిగా తగ్గేక కూడా శేఖర్ రోజూ ఏదో ఒక టైముకి వొచ్చి చూసి వెడుతూ ఉండేవాడు.

"మంచివాడు! పిలవగానే వొచ్చాడు. మందులు కూడా తనే ఇచ్చాడు. తగ్గినా వొచ్చి చూసివెడుతున్నాడు– దేవుడి లాటి మనిషి" అన్నాడు నాన్న. ఆ మాటలు మాలినికి చాలా సంతోషం కలుగుజేశాయి. కాని గౌరి వెంటనే, "అతను వొచ్చేది నిన్ను చూడ్డానికి కాదే అమ్మా! నాలుగు నిమిషాలు నిన్ను చూస్తే నలభై నిమిషాలు మీ చిన్నమ్మాయిని చూస్తాడు" అంది వెక్కిరింపుగా నవ్వుతూ.

మాలినికి ఆ మాటల్లోని వ్యంగ్యం అర్థమైనా బాధ పడలేదు. అందులో నిజం ఉండడం ఆమెలో కొంత గర్వాన్నీ, పెద్ద సంతృప్తినీ కలిగించాయి. అందుకే ఆ మర్నాడు శేఖర్ రాకపోతే తనే వెళ్లి ధన్యవాదాలు చెప్పింది.

"అంటే, ఇంక నన్ను రావొద్దనా?" అన్నాడు సగం హాస్యంగా, శేఖర్.

"కాదు.... కాదు...." అంది మాలిని గాభరాపడి. నిజానికి అదే తన ఉద్దేశం. శేఖర్ మర్యాద పోగూడదని ఆమె ఆత్రత. ఆ కారణం తెలుసుకోకుండా నిజం మాత్రం గ్రహించి అతను ఆమెని ఇరకాటంలో పెట్టేడు.

"గాభరాపడకు– నువ్వన్నది నిజమే.... కాని, నిన్ను చూడకపోతే నాకు తోచదు." అన్నాడు శేఖర్.

"కాని, ఎలాగ? నేను మాటిమాటికీ వొస్తే బాగుండదు కదా! రేపటినించి నా కాలేజీ తెరుస్తారు కూడాను" అంది మాలిని.

"కుదిరినప్పుడల్లా రా...." అంటూ చాలా చెప్పేడు. తియ్యటి మాటలకన్నా, విలాసమైన ఆటలుకన్నా, తమ మధ్య పెద్ద బంధం ఉందని మాలిని గ్రహించింది. తరవాత రెండు రోజులు అటు వెళ్లడానికి ఆమెకి ధైర్యం లేకపోయింది. ఆ రెండు రోజులూ రెండు యుగాలలాగ గడిచాయి. ఎలాగేనా ఒక్కసారి వెళ్లి అతనితో మాటలాడాలని అనిపించి మూడోరోజు ప్రయత్నం చేసింది. కాని అటు గౌరీ, ఇటు అమ్మా ఆ ప్రయత్నాన్ని సాగనివ్వలేదు. తన మనసులోని మాటని గ్రహించి వాళ్లు అవసరమైన ప్రతిబంధకాలు ఉపయోగించారు.

కొంచెం రోజుల తరువాత కాలేజీనించి వొస్తూంటే పార్కు దగ్గర శేఖర్ కనిపించాడు. అతన్ని చూడగానే బాధ పడిపోయింది మాలిని. లోతుకి పోయిన కళ్ళు– జబ్బుచేసిన మనిషిలాగ ఉన్నాడు.

"ఎందుకలా అయిపోయారు?" అంది మాలిని నిజమైన బాధతో.

"నిన్ను చూడక...." అన్నాడు శేఖర్.

ఆ మాటల్లోని నిజం గుర్తించి తాను కేవలం మానసికంగా మాత్రమే బాధపడినందుకు సిగ్గుపడింది మాలిని. ఆమె ముఖంలో జాలీ బాధా అతనికి స్పష్టంగా కనిపించాయి.

"నాకూ– మిమ్మల్ని చూడాలనే ఉంది. కాని వాళ్లు రానివ్వరు. ఎలా?" అంది. ఇప్పుడు ఆలోచిస్తే అంత నిర్మలంగా నిజంచెప్పిన మాలినికి తనమీద తనకే అసహ్యం, జాలీ కలుగుతున్నాయి. కాని అప్పుడు అతను తనకి ఆరాధ్యుడు. అంత చదువుకున్నా తనకోసం బెంగపెట్టుకున్న మనిషి. ఆ క్షణాలలో ఆమె గుండెలనిండా అతనంటే ప్రేమ.

"ఆ మాత్రం అన్నావు. అదే చాలు...." అన్నాడు శేఖర్ పార్కులోకి దారితీస్తూ.

"ఎప్పుడేనా కుదిరితే నేను వొస్తాను. కాని మీరిలాగ ఆరోగ్యం పాడుచేసుకోకూడదు. నాకు ఎంత బాధగాఉందో తెలుసా?" అంది మాలిని. ఆమె కళ్లలో నీరు.

"అలాగే" అన్నాడు శేఖర్ బరువుగా.

"ప్రామిస్!"

"ప్రామిస్" అన్నాడు ఆ వంకతో ఆమె చెయ్యి తన చేతుల్లోకి తీసుకుంటూ.

పదినిమిషాలయాక ఇంటికి పోవాలని లేచింది. అతను కాదన్నా, తరవాత ఇంట్లో జరగబోయే రభసని గురించి మాలిని చెప్పగానే సరేనన్నాడు.

వెళ్లేముందర ఏర్పాటు చేసుకున్నారు. అతనికి నైట్ డ్యూటీ ఉంటే ఆ మర్నాడు ఉదయం కాలేజికి వెడుతూనూ వొస్తూనూ మాలిని అతన్ని ఆ పార్కులో కలుస్తుంది. మిగిలిన రోజుల్లో అతను ఎనిమిదినించి ఆరుదాకా హాస్పిటల్లో ఉండాలి.

ఇలాగ రెండు మూడు నెలలు గడిచాక ఎలాగో ఇంట్లో తెలిసింది. నాలుగైదుసార్లు మాలిని తన పాత క్లాస్ మేటుని చూడ్డానికన్న నెపంతో శేఖర్ ఇంటికి వెళ్లింది. అతను లేకపోయినా, అతని స్నేహితులు రామూ, నాయుడూ ఆమెని కూర్చోబెట్టి కబుర్లు చెప్పేవారు. రెండుసార్లు ఆ సమయంలో శేఖర్ వొచ్చి వాళ్లని తిట్టేడు. ఇంటికి రావొద్దని మాలినికి చెప్పేడు. ఆమెకి అర్థం కాలేదు. కాని ఆ తరవాత ఆ ఇంటికి పోలేదు.

గౌరి కానుపుతో అమ్మ బిజీగా ఉండడాన్న అప్పటిదాకా కొంత సుళువుగా వెళ్లగలిగింది. కాని గౌరి వెళ్లాక అమ్మ చాలా కట్టుదిట్టాలు చేసింది. ఆ తరవాత తెలిసింది–

గౌరి మొగుడు తననీ శేఖర్‌నీ పార్కులో చూశాడని. సహజంగానే అతను ఆ మాట గౌరికీ, గౌరి అమ్మకీ, అమ్మ నాన్నకీ చెప్పింది.

"ఇంక కాలేజికి వెళ్లకు" అంది అమ్మ తిట్టి తిట్టి అలిసిపోయి.

"నే నేమీ తప్పుపని చెయ్యలేదు" అంది మొదట వాదిస్తూ, తరవాత ఏడుస్తూ మాలిని.

"వాడెవడో— మన కులమైనా కాదు. వాడితో ఆ పార్కుల వెమ్మట తిరిగి, అడ్డమైన వేషాలూ వేసి ఇంకా ఆ నంగనాచి మాటలేమిటే?" అంది నెత్తిమీద, ముఖంమీద, కొడుతూ అమ్మ.

ఎలా చెప్పాలో తెలియలేదు మాలినికి. మరో వారంలో కోర్సులు ముగిసి ప్రెపరేషన్ సెలవులిస్తారు. పరీక్షలు నాలుగైదు వారాల్లో.

మర్నాడు కాలేజికి బయలుదేరబోతోంటే అమ్మ అడ్డుకుంది. ఆమె మరిచిపోతుందని ఆశపడ్డ మాలిని ఇంట్లోనే ఉండిపోయింది. కాని, నాలుగురోజుల తరవాత తన క్లాస్‌మేట్లు రవీ, ఆనందరావూ ఇంటికి వొచ్చి నోట్సు ఇచ్చి రాసుకొమ్మన్నారు. వాళ్లిద్దరూ ఆమెకి మంచి స్నేహితులు. క్లాసులో తనకి దగ్గరగా కూర్చునేవాళ్ళు. ఎందుకనో, వాళ్ల రాక అమ్మకి కోపం తెప్పించలేదు. అందుకనే, తనకి వొంట్లో బాగాలేదని చెప్పి వాళ్లని మళ్లీ రమ్మంది మాలిని. వాళ్లు తరుచు వొచ్చి వెళ్లేవారు.

పరీక్షలయేదాకా జాగ్రత్తగా ఉంది మాలిని. పార్కు పక్కనించి కాక కొంచెం చుట్టుతిరిగి వెళ్లేది కాలేజీకి. వొచ్చేటప్పుడు రవినో, ఆనందరావునో తనతో తీసుకొచ్చేది. అమ్మకి నమ్మకం కలిగేది అలాగ. లేకపోతే పరీక్షలు రాయ నివ్వదని భయం. నిమిషం నిమిషం శేఖర్ దీనమైన ముఖంతో ఆమె తలపులలోకి వచ్చేవాడు. కాని బాధగానే అయినా దృఢంగా అతన్ని పక్కకి నెట్టి మాలిని చదివి పరీక్ష రాసింది.

పరీక్షలు ముగిసిన రోజున రవి ఆమెతో వొస్తానన్నా వొద్దని మాలిని పార్కుకి పరుగెట్టింది. కొంతసేపు చూసింది— శేఖర్ కనిపించలేదు. బహుశా అతనికి పగటి డ్యూటీ అయిఉంటుందనుకుని ఇంటికి బయలుదేరింది. బరువుగా నడుస్తూ మధ్యలో ఇంటిరోడ్డు వొదిలి మరోవేపు వెళ్లి శేఖర్ రూమ్‌కి చేరింది.

తలుపు సగం తీసిఉంది.

లోపలినించి నవ్వులు వినిపిస్తున్నాయి. వాటిలో శేఖర్ గొంతుకూడా వినిపించి మాలిని హృదయం ఆనందంగా నాట్యంచేసింది. పార్కుదగ్గర తనని కలియనందుకు ఆమెకి తాత్కాలికంగా శేఖర్‌మీద వొచ్చిన కోపం త్వరగా మాయమైపోయింది. ఈ రోజుకోసం ఆమె ఎదురుచూసి చూసి ఉంది. ఇవేళ శేఖర్‌తో మాట్లాడి అన్నీ నిర్ణయించెయ్యాలి. తాను లేకపోతే బ్రతకలేనని శేఖర్ ఎన్నోసార్లు చెప్పేడు— తనకీ అలాగే ఉంది. శేఖర్ కాని, తాను గాని ఎక్కువకాలం వేరువేరుగా బ్రతకసక్కర్లేదు. అతను సరే నంటే అన్నీ, అందరినీ వొదులుకుని అతన్ని పెళ్లిచేసుకుని వొచ్చెయ్యడానికి తాను సిద్ధంగా ఉంది. ఆ మాట శేఖర్ తనతో చాలాసార్లు అన్నా ఆమెకి ధైర్యం లేకపోయింది. కాని, ఈ ఎడబాటు వేదనలోని వేడి తనకీ ధైర్యం ఇచ్చింది. తన మాట విని అతనెంత ఆనందపడతాడో మాలిని ఊహించుకుంది.

నెమ్మదిగా తలుపు తోసి లోపలికి చూసింది.

అక్కడ ఉన్న ముగ్గురూ నవ్వుల మధ్య ఒక్కసారి ఆగిపోయారు.

శేఖర్ గళ్ళలుంగీ వేసుకున్నాడు. అతని బనియన్ చిరుగులుపట్టి ఉంది. కిందటిసారి— మొదటిగా— అతన్ని చూసినప్పుడు బనియన్‌కి చిరుగులు లేవు.

"నువ్వా, మాలినీ!" అన్నాడు.

అతని స్నేహితులిద్దరూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

ఏమనాలో తెలియక, "మీతో మాటలాడదామని వొచ్చాను" అంది మాలిని.

"బ్రదర్స్!— మీరు కొంచెంసేపు బయటికి వెళ్లి గాలిపీల్చుకుని రండి" అన్నాడు శేఖర్.

"యస్ డాక్టర్! మీ ఆరోగ్యం జాగ్రత్త" అన్నాడు ఒకడు. ఇద్దరూ పక్కకి వెళ్లి బట్టలు మార్చుకుని వొచ్చారు. మాలినిని చిత్రమైన చిరునవ్వుతో పలకరించి బయటికి వెళ్లేరు.

"కూర్చో మాలినీ!" అన్నాడు శేఖర్. వాళ్లు వెళ్లిపోయినా అతను ఆమె ఆశించిన ఉద్రేకం చూపకపోవడం ఆమెకి అర్థంకాలేదు. అతని ఉద్రేకానికి ఆనకట్టలు ఎలాగ వెయ్యాలో ఆలోచించిన మాలినికి ఆ అవసరమే రాలేదు.

"ఎలాగ ఉన్నారు?" అంది మాలిని బల్లమీద కూర్చుంటూ. అతను ఆ గదిలో ఉన్న ఒక్క కేంప్‌కాట్ మీద కూర్చున్నాడు.

"బాగానే ఉన్నాను" అన్నాడు నిజం చెప్తూ అతను. మంచి ఆరోగ్యంగా కనిపిస్తున్నాడు. "నువ్వెందు కిలాగ వొచ్చావు? మళ్లీ జ్ఞాపకం వొచ్చానా? లేక— ఇంట్లో ఎవరికైనా జ్వరమా?" అన్నాడు.

"అదేంకాదు- మా వాళ్లు నన్ను బయటికి వెళ్ళనివ్వ లేదు- రాలేకపోయాను. ఇవేళ వొచ్చాను" అంది మాలిని.

"అలాగా!" అన్నాడు శేఖర్ పొడిగా.

"అవును!- నేను మిమ్మల్ని ఎప్పుడూ మరిచిపోలేదు" అంది మాలిని.

శేఖర్ చిరునవ్వుతో, "అవును. నువ్వు కాలేజీనించి వొస్తూ మీ ఫ్రెండ్స్‌తో షికారుకొచ్చినప్పుడు కూడా అలా అనిపించలేదు" అన్నాడు.

"వాళ్ళు నా ఫ్రెండ్స్! క్లాస్‌మేట్స్" అంది మాలిని ఆశ్చర్యంగా.

"అవునవును.... రెండుసార్లు సినిమాకి వెళ్లేవు. అతనూ నీ క్లాస్‌మేటు అయి ఉండాలి" అన్నాడు శేఖర్.

"మా పెదనాన్న కొడుకు!"

"గుడ్!- అయినా, మాలినీ! ఎవరెవరైతే నాకేం? నీ ఇష్టం. మీ వాళ్ళ ఇష్టమూను. నీ ఫ్రెండ్స్ నీకు ఉంటారు. అడగడానికి నే నెవర్ని?" అన్నాడు శేఖర్.

దెబ్బతిన్నట్టు చూసింది మాలిని. కొంచెం కాలం కిందట ఇలాటి మాటలలోని విషం ఆమెకి తెలిసిఉండదు. కాని, శేఖర్ ఆమెకి నేర్పేడు. ఆమెకి సుళువుగా అర్థమైంది.

వొస్తోన్న కన్నీళ్ళని ఆపుకుని, "శేఖర్!- మీరు నన్ను పెళ్లిచేసుకుంటానన్నారు. నేను లేకపోతే బతకలేనన్నారు. ఇలాగేనా మాటలాడేది?" అంది.

"అనడమే కాదు మాలినీ! మా వాళ్ళతో చెప్పేను కూడా. మీ కులం వేరయినా సరే చేసుకుంటానన్నాను. మా వాళ్ళు ఏ పరిస్థితుల్లోనూ వీలు లేదన్నారు"

"అదన్నమాట!" అంది మాలిని.

"కాదు? నాకేం? వాళ్ళు కాదన్నా ఎదిరించే శక్తి ఉంది నాకు. కాని, నీ కోసం చూసి చూసి నువ్వు రాకపోతే ఎన్ని పడిగాపులు పడ్డానో నీకు తెలుసునా? మీ ఇంటిచుట్టూ తిరిగాను.. కనిపించినప్పుడల్లా- నీ పక్కన ఎవరో ఒకరు!"

"వాళ్లెవరో చెప్పేను."

"చెప్పావనుకో! కాని, అందరూ అనేది పేరు. కిట్టనివాళ్ళు చాలామంది ఉంటారు. అయినా, కొంతమంది అయినా నిజం చెప్పరా?"

"అంటే?" అంది మాలిని గద్గదంగా.

"ఏడవకు- నేను నిన్ను రమ్మనలేదు."


మాలిని కళ్ళు తుడుచుకుని, "ఏమన్నారుట?" అంది.

"అవన్నీ ఎందుకులే! అబద్ధాలు చెప్తున్నారని వాదిస్తావు! నువ్వు వొస్తావని అనుకోలేదు గాని వొచ్చావు. మంచిపని చేశావు. భార్యా రూపవతీ శత్రువని చెప్పేరు.



*With best Compliments from*

# Vijaya Decorators

Prop : *G. PANDURANGAM*



Mfgrs. of Cinema Theater Seats
Specialists in False Ceilings,
Wall Panelling and
Modern Interior
Decoration



*Show Room :*
No. 3,SAGAR VIEW BLDGS
TANK BUND ROAD
HYDERABAD-500 029

*Workshop :*
1-2-597/22A
LOWER TANK BUND ROAD
HYDERABAD-500 029

నీ అంత అందమైన అమ్మాయిని ఆరాధించేవాళ్ళు ఎప్పుడూ ఉంటారు. అంత అందం లేకపోయినా— నాకు సుఖం ఇస్తుందని ఆశపడే అమ్మాయిని వచ్చేనెల పెళ్ళిచేసుకుంటాను."

'చిన్నదెబ్బ తగిలితే దుఃఖం. అదే పిడుగులాటిదయితే ఏం జరిగిందో కూడా తెలీదు. మాలినికి అంతా బోధపడింది. దుఃఖం రాలేదు.

"అంటే— నా కులం, గుణం— మంచివి కావన్న మాట" అంది మాలిని.

"నే నలాగ అనలేదులే— నీ మంచికోసమే చెప్పేను .... నీ మీద నాకు కోపం లేదు. కాని మనకి పెళ్ళి అయి ఉంటే సుఖపడేవాడిని కాదు. అన్నట్టు— వొచ్చే నెల నా ప్రాక్టీసు కూడా మొదలవుతుంది. క్లినిక్ పెడతాను. ఎక్కడో తెలియగానే అడ్రస్ ఇస్తాను. మందు కావలసినా, నన్ను చూడాలనిపించినా, రా...."

మాలిని లేచి నిలబడింది.

"నువ్వంటే నిజంగా నా కిష్టం మాలినీ! ఎప్పుడు రావాలన్నా రా...." అన్నాడు శేఖర్ చిరునవ్వుతో.

ఎర్రటి కళ్ళలోనించి బాణంలాటి చూపుని గమనించ లేదు శేఖర్. మాలిని నెమ్మదిగా బయటికి నడిచింది.

ఇంటికి వెళ్ళేసరికి అమ్మ ఉగ్రరూపంలో ఉంది.

"వాడి ఇంటికి వెళ్ళేవు. అవునా?" అంది.

"అవును" అంది మాలిని.

అంతే. పది నిమిషాలు అమ్మ చేతులు తన శరీరం మీద తాండవం చేశాయి. శేఖర్ మందులు ఇచ్చిన శక్తి పోలేదు అన్నమాట. మాలినికి ఆ శిక్షలో ఒక అవసరం కనిపించింది. ఆపుకున్న దుఃఖం వొచ్చి లోపలి బాధ కన్నీటిగా బయటికి వెళ్ళింది.

శేఖర్ మీద ఇంక మాలినికి ఏ కోరికా మిగలలేదు. ఏ కోపమూ మిగలలేదు. అతన్ని మనసులో నించి తుడిచింది.

ఇవేళదాకా.

"అమ్మా!" అన్నాడు అరుణ్. కప్పిన రగ్గు పక్కకి నెట్టి లేచి కూర్చున్నాడు.

వాడిని చేతుల్లోకి తీసుకుంది మాలిని. వొళ్ళంతా చెమటతో తడిగాఉంది. ఆమెకి మనస్సు కొంత తేలికపడింది.

"ఎలా ఉందిరా?" అంది మాలిని.

"ఆకలిగా."

"సరే. పద— ముఖం కడుక్కో."

వాడికి తినడానికి ఇచ్చి తానూ కొంచెం తింది. ఉదయంనించీ ఏమైనా తినమని బ్రతిమిలాడుతూన్న పార్వతికి చాలా సంతోషం కలిగింది.

"కిరణ్‌కి లంచ్ పంపేటప్పుడు నువ్వూ పో. వీడికి జ్వరం పోయిందని చెప్పు. లేకపోతే వినడు" అంది మాలిని.

"వెడతానమ్మా" అంది పార్వతి.

మధ్యాహ్నం బడికి వెడతానని మారాం చేశాడు అరుణ్. రేపు వెడుదూగాని. ఇవేళ నీరసంగా ఉంటుంది అని కష్టపడి వాడిని ఒప్పించింది మాలిని.

రాత్రి నిద్ర బాగా పట్టక ఆమెకి ఇప్పుడు నిద్ర వొస్తోంది. కాని, అరుణ్ నిద్రపోవడం ఆమెకి ఇష్టం లేదు. తాను నిద్రపోతే వాడూ అంతే చేస్తాడు. వాడితో కాలక్షేపం చేస్తూ సాయంత్రం దాకా గడిపింది. కిరణ్ రాగానే వాళ్ళని వొదిలి తాను స్నానంచేసి పూజచేసి హాస్పిటల్‌కి బయలు దేరింది. కారు కదలకుండానే శేఖర్ స్కూటర్ మీద వొచ్చాడు.

"బయటికి వెడుతున్నారా?" అన్నాడు శేఖర్. ఉదయం నించీ మళ్ళీ ఆమెని చూడ్డానికి అతనెంతగానో ఉబలాట పడ్డాడు.

"అవును— అరుణ్ బాగానే ఉన్నాడు. జ్వరం లేదు ...." అని, పార్వతిని పిలవమని డ్రయివర్‌ని పంపింది మాలిని.

"నిన్ను చూడ్డానికే వొచ్చాను" అన్నాడు కొంచెం దగ్గరగా వొచ్చి శేఖర్.

అసహ్యంగా చూసింది మాలిని. ఆ తీక్షణత ఈసారి శేఖర్‌ని ముడుచుకుపోయేలాగ చేసింది.

మాలిని పర్సులోనించి ఒక నోటు తీసి అతనికి ఇస్తూ "మీ విజిటింగ్ ఫీ. తీసుకోండి" అంది. మరొక ఇరవై నోటు.

"అక్కర్లేదు" అన్నాడు శేఖర్.

అప్పటికి పార్వతి వొచ్చింది. "డాక్టరుగారికి కాఫీ ఇచ్చి పంపించు— ఈ డబ్బు కూడా ఇయ్యి" అని నోటు పార్వతికి ఇచ్చి కారులో కూర్చుంది. వెంటనే కారు బయలుదేరింది.

హాస్పిటల్‌లో వాసుదేవరావు గదిలో డాక్టర్ స్వామి ఉన్నారు. ఆమెని చూసి చిరునవ్వుతో, "వారం రోజులలో ఈయనని డిశ్చార్జ్ చేస్తాం— తెలుసా!" అన్నాడు.

"నిజంగా!" అంది మాలిని సంతోషంతో.

"ఓ యస్! ఇవేళ టెస్టులు చాలా బాగా ఉన్నాయి. రేపటినించి సెడేషన్ బాగా తగ్గిస్తాను. మందులు తీసుకోవాలి. కాని, ఇక్కడ ఉండనక్కర్లేదు. అవసరమైతే కొంచెం కాలం ఒక నర్సుని పెట్టుకోండి" అన్నాడాయన.

వాసుదేవరావు నీరసంగా నవ్వేడు.

అది చూసిన మాలిని ముఖం కాంతివంతం అయిపో యింది.

డాక్టర్ వెళ్ళిపోయాడు.

అతని గుండెలమీద తేలిగ్గా చేస చేతులు పెట్టి, "ఇంటికి వొస్తారంటే నాకు ఆనందంగా ఉంది!" అంది మాలిని.

ఆమె తల నిమిరి మరొకసారి నవ్వి, "నాకూను— పిల్లల్ని చూడాలని ఉంది" అన్నాడు వాసుదేవరావు.

"వాళ్లూ వొస్తామంటున్నారు. రేపు తీసుకొస్తాను...."

పెరిగిన గెడ్డాలు చూపించి "ఇవి పోయాక...." అన్నాడు వాసుదేవరావు.

"రేపు తీసెయ్యండి."

"డాక్టర్ ఒప్పుకోవాలి."

"నేను ఒప్పిస్తాను"

డాక్టర్ అంగీకరించాడు. మర్నాడు అరుణ్, కిరణ్ డాడీ! డాడీ! అంటూ వొచ్చారు. కాని నిమిషం తరవాత వాళ్లు మాలిని రెండు పక్కలా అంటిపెట్టుకుని ఉండిపోయారు. మాలిని బుజ్జగించినా, ఆయనకి దగ్గరగా వెళ్లనే లేదు.

ఇంటికి వొచ్చాక "ఏం అలా చేశారు?" అంది మాలిని.

వాడి మొహం వీడూ వీడి మొహం వాడూ చూసు కున్నారు. అంతే.

మళ్లీ క్రమంగా అలవాటు చెయ్యాలి అనుకుంది మాలిని.

## 3

గార్డెన్‌లో కుర్చీలో కూర్చుని ఆకాశంలోకి చూస్తు న్నాడు వాసుదేవరావు.

కుక్కపిల్ల ఆడుకుంటూ అటూ ఇటూ తిరుగుతోంది. వాసుదేవరావుగారు ఇంటికి వొచ్చినరోజు మదన్ దాన్ని తెచ్చి పిల్లలకి ఇచ్చేడు. చాలా చక్కటి కుక్క అది. పిల్ల లిద్దరికీ అది అంటే ప్రాణం.

మాలిని అతనికి ఎదురుగా కూర్చుని అతన్ని పరిశీలి స్తోంది. ఆ ముఖంలో చిరునవ్వు లేదు. సుఖం కనిపించదు.

"ఏమిటండీ అంత ఆలోచన?" అంది మాలిని.

"నీకు తెలుసును" అని, మళ్లీ తల తిప్పుకున్నాడు వాసుదేవరావు.

అతను హాస్పిటల్ నించి వొచ్చి రెండు నెలలయింది. ఇరవై రోజులకే పూర్తిగా నార్మల్ అయి ఆరోగ్యంగా ఉంటాడని డాక్టర్ స్వామి చెప్పేరు. కాని, ఆశించిన అభి వృద్ధిలో అతి కొంచెం మాత్రమే నిజమయింది. అతను దేని కోసమో బాధపడుతున్నాడని గ్రహించిన మాలిని ఒకనాడు అడిగింది. ఆ రాత్రి ఆయన నిద్రపోలేదు. అశాంతిగా అటూ ఇటూ దొర్లుతున్నాడు.

లైటువేసి, టైము చూసింది మాలిని. ఒంటిగంట. ఆమె పదికే నిద్రపోయి ఇప్పుడు లేచింది.

"ఏమిటండీ?" అంది ఆత్రతగా.

"ఏమీ లేదు మాలినీ— మనసు బాగా లేదు" అన్నా డాయన.

"నేనూ అలాగే అనుకున్నాను. మీరే చెప్తారని అను కున్నాను.... కాని, డాక్టరు నొకసారి రమ్మనేదా? మిమ్మల్ని చూస్తే భయంగా ఉంది" అంది మాలిని.

"డాక్టరు చెయ్యగలిగిందంతా చేశాడు మాలినీ!"

"ప్లీజ్! ఎందుకని బాధపడుతున్నారు?— ఏమిటి మీ మనసులో ఉంది?"

వాసుదేవరావు కొంచెం ఆలోచించి, నిజం చెప్పా లంటే— "నువ్వే నాకు మనశ్శాంతిని ఇవ్వగలవు మాలినీ!" అన్నాడు.

సగం భయంతోనూ సగం ఆశ్చర్యంతోనూ, చాలా అందామనుకుని, ఏమీ అనలేక, "చెప్పండి" అంది.

"నువ్వు కాదనకూడదు...."

బాధపడుతూన్న అతని కళ్లల్లోకి వేదనగా చూసి, "చెప్పండి" అంది మాలిని మళ్ళీ.

"మాలినీ! నువ్వు నాకు డైవోర్స్ ఇవ్వాలి."

ఆఘాతాలకి అలవాటుపడిన మాలిని బెదిరిపోయి చూసి, "డైవోర్సా?— నేనేం చేశానండీ?" అంది.

"చాలా చేశావు మాలినీ! ఒకటి కాదు. నీ జీవితం నా కోసం ధారపోశావు. నా పిల్లలకి తల్లివయావు. నా ప్రాణాన్ని రక్షించేవు. నా ఇంటిలోకి మళ్ళీ వెలుతురు తెచ్చేవు."

"అది కాదండీ! పొరపాటు ఏమి చేశాను? నన్నెందుకు వొదిలేస్తారు?" అంది మాలిని ఏడుస్తూ.

"పొరపాటు నువ్వు చెయ్యలేదు మాలినీ! నేను చేశాను. వొదిలేసేది నేను కాదు నువ్వు."

"నేను కాదంటే?"

"ఇలాగే బాధపడతాను.."

"నాకేమీ అర్థంకావడం లేదండీ!" అంది మాలిని.

ఆమెని దగ్గరగా తీసుకుని ఓదార్చాడు వాసుదేవరావు.

"నీమీద ఉన్న ప్రేమకొద్దీ ఈ కోరిక కోరుతున్నాను మాలినీ! నీకు పాతిక వయసు లేదు. నాకు ఏభై ఆరు. ఆ రోజుల్లో నన్ను పెళ్లి చేసుకోమని నేనే అడిగాను. నిజమే. నీ మీద నా విషయంలో రకరకాల వదంతులు మొదలు అయి హద్దులేకుండా పోయాయి. అప్పటికి పిల్లలిద్దరూ నిన్ను పెనవేసుకున్నారు. నీకు కావలసిన యవ్వనం లేకపోయినా, ఆ కారుకూతలనించీ, బురదలాటి నీ పరిస్థితులనించీ నిన్ను మీదికి తీసి నీ మొహంలో చిరునవ్వులు పూయించా లనిపించింది. ఇటు నీకూ, అటు పిల్లలకీ ఉపకారం జరుగుతుందని నిన్ను అడిగాను. నువ్వు సరేనన్నావు."

"నేను— మీకూ వాళ్ళకీ లోటు చేశానా?" అంది మాలిని.

"లేదు మాలినీ! కాని, ఈ జబ్బులో నా గురించిన నిజం నేను తెలుసుకున్నాను. నీ అందంకోసం నిన్ను చేసుకున్నాను. నీకు చేసింది ఉపకారం కాదు— ద్రోహం. ఆర్నెల్లు మాత్రం నువ్వూ, నేనూ— భార్యాభర్తలుగా ఉన్నాము. తరవాత ఈ జబ్బుతో మనం ఇద్దరు ఆత్మీయులుగా మాత్రం బతికాము."

"బాధ లేదు. అలాగే బతుకుదాం" అంది మాలిని.

"నువ్వలాగ అనుకుంటావు. అంటావు. కాని నా పరిస్థితి ఎంత మరుగుపడినా, మనకింక అభిమానాలు తప్ప వేరే సంబంధం ఉండదు. దానికి నువ్వు బాధపడవు. కాని ఇరవై నాలుగ్గంటలూ నాకు నిన్ను గురించిన విషాదమే మాలినీ! నీ అందంతో, నీ ఆస్తితో, నీకు ఈడుగా ఉన్నవాడిని చేసుకో. నేను ఆనందంగా అక్షతలు వేస్తాను."

"కాని— మిమ్మల్నీ, పిల్లల్నీ వొదిలి ఎక్కడికి పోయేది? మీరు బాగుండాలనే నా కోరిక. ప్రాణం కావాలన్నా ఇస్తాను. ఇంక వయసు, యవ్వనం అంటారా? మీతో అంతా చెప్పేను. ఒకడు నన్ను ప్రేమించి నా మీద అపవాదులు విని అనుమానాలు పెట్టుకుని వాటితో కులాన్ని కలిపి నన్ను కాదన్నాడు. కాని మీరు నా మీద అపవాదు వచ్చింది గదా అని నా రక్షణకోసం నన్ను చేసుకున్నారు. మరొకడికి నాతోపాటు డబ్బు కావాల్సి వొచ్చింది. అదిలేక నన్ను కాదన్నాడు. మీరు నాకు ఆస్తులు ఇవ్వడానికి నన్ను భార్యగా స్వీకరించారు. ఆ ఇద్దరూ నా ప్రియులుగా మాత్రం రావడానికి సిద్ధంగా ఉన్నారు. కాని, నేను ప్రేమించేది మిమ్మల్ని. ఎక్కడికి పొమ్మంటారు?" అంది మాలిని ఏడుస్తూనే.

"శాశ్వతంగా ఎక్కడికీ పోవద్దు మాలినీ! రెండు నెలలు అటూ ఇటూ తిరిగిరా. ఎవరినైనా తోడిచ్చి పంపుతాను. మన మదన్ లేడూ? అతని అక్కలిద్దరూ అమెరికాలో ఉన్నారు. అతనూ నీతో ఉంటాడు. ఆ తరవాత నువ్వు రా. నా పార్టనర్‌గా నువ్వు నీ పని చూసుకో. పిల్లలుకూడా నిన్ను వదలరు. ఇక్కడే ఉంటూ వాళ్ళని చూసుకో. నిజానికి నేనూ నిన్ను వదల్లేను మాలినీ! నే నడిగేది విడాకులు ఇమ్మని. నాకెంత బలం వస్తుందో తెలుసా? లేకపోతే ఏదో హత్యచేసినట్టు గుండెల్లో బాధ.... అంతా నీ చేతిలో ఉంది."

మాలిని మాట్లాడలేదు. కదలలేదు.

"ఆ నిద్రమాత్ర ఇయ్యి—"

మాలిని మాత్ర ఇచ్చింది.

ఆ తరవాత రోజులు బరువుగా గడుస్తున్నాయి. వాసుదేవరావు ఆ మాట మళ్ళీ ఎత్తలేదు గాని ఆ విషయమే నిర్విరామంగా అతన్ని లోలోపల దొలిచేస్తుందని మాలినికి తెలుసును.

ఇది జరిగిన తరవాత ఈ రోజు మాలిని ఒక నిర్ణయానికి వొచ్చి, "ఏమిటండీ ఆ ఆలోచన?" అంది. ఆమెకి తెలుసును.

"నీకు తెలుసును." నిజమే.

"మీరు బాగా ఆలోచించారా? అన్యాయం చెయ్యడం మీకు చేతకాదు.... కాని...."

"అన్నీ ఆలోచించాను మాలినీ! నీ కెంత వ్యధ కలుగుతుందో నాకు తెలుసును. నేను పెద్ద పొరపాటు చేశాను. కాని రెండో పొరపాటు చెయ్యలేను. ఎంత సరిపెట్టుకున్నా పశ్చాత్తాపం నన్ను దహిస్తూనే ఉంది. రోజూ ఇరవైనాలుగ్గంటలూ...."

చాలా సేపయాక మాలిని మెల్లిగా, "వేరే మార్గం లేదా?" అంది.

"లేదు మాలినీ! నాకు మనశ్శాంతి కలగాలంటే నువ్వు ఆ కాగితాల మీద సంతకం పెట్టాలి. ఆ తరవాత నేను చెప్పినట్టు చెయ్యాలి...."

"సరే" అంది మాలిని పొంగివొస్తోన్న బాధని లోలోపల దిగమింగుకుని.

"థేంక్యూ మాలినీ!" అన్నాడు వాసుదేవరావు ఆనందంగా. అతని ముఖం ఒక్కసారి మారిపోయింది. ఆ మార్పు మాలినిలో హద్దులేని విచారాన్నీ సంతోషాన్నీ ఒక్కసారి కలుగజేసింది.

"కాని...." అంది మాలిని.

"ఏమిటి? నువ్వే షరతు పెట్టినా సరే. నేను రడీ. చెప్పు"

"షరతు ఏమీ కాదు. పిల్లలిద్దర్నీ వొదల్లేనండీ!" అంది మాలిని.

"వదలమని ఎవరన్నారు? నువ్వు వాళ్లతోనే ఉంటావు."

"అయితే అమెరికా వెళ్లక్కరలేదా?" అంది రిలీఫ్‌తో మాలిని.

"అదా! వెళ్లాలి. కాని- వాళ్లకీ సెలవులు వొస్తున్నా యిగా! తీసికెళ్ళు. కొద్ది రోజులు పోయాక వీలైతే నేనూ వొస్తాను."

మాలిని లేచి లోపలికి వెళ్లింది.

చీకటి గదిలో కూర్చుని ఏడిచింది.

లైటు వేసేరెవరో.

మాలిని తల ఎత్తింది. వాసుదేవరావు గంభీరంగా చూస్తూ నిలబడ్డాడు.

"సారీ మాలినీ! నీ గుండెల్ని పిండేస్తున్నానని నాకు తెలుసును. కాని, మనిషి స్వార్థానికి హద్దుల్లేవు.... నీకు చాలామంది చాలా రకాల అన్యాయాలు చేశారని తెలుసును. నీ తల్లిదండ్రులు మొదలుకుని. వాళ్లలో నే నొకడిని.... వాళ్లందరినీ క్షమించావు. నన్నూ క్షమించు" అన్నాడు.

"మీ మీద నాకు కోపం లేదండీ! మీరు బాగుంటే అదే నాకు చాలు."

"నువ్వు నిజం చెప్తున్నావని నాకు తెలుసును మాలినీ! కాని, జీవితంలో అన్ని ఒడిదుడుకులు చూశాక నువ్వెంత బాధపడుతున్నావో కూడా నాకు తెలుసును. మరొక్క మాట మాత్రం మరిచిపోకు. నీ మీద ఉన్న నా ప్రేమాభిమానాలు ఎక్కువ అవుతాయి గాని, నీ ఈ త్యాగం తరవాత తగ్గవు."

మాలిని కళ్లు తుడుచుకుని "నాకు తెలుసునండీ" అంది.

"ముఖం కడుక్కుని హాల్లోకి రా. అక్కడ వాళ్లు మనకోసం ఎదురుచూస్తున్నారు."

"ఎవరు?"

"లాయరూ, మదన్. ఈ వ్యవహారమంతా ఇంకెవ రికీ తెలీదు...."

"అంత తొందర ఏమిటి?" అంది మాలిని.

"కాగితాలన్నీ ఎప్పుడో సిద్ధంచేయించాను మాలినీ. నాకు బ్రతకాలని ఉంది. కాని అదే నీ కాళ్లకు గొలుసు లవా లని కాదు. త్వరగా రా! నీకోసం చూస్తూ ఉంటాను."

ఇరవై నిమిషా లయాక మాలిని వెళ్లింది.

లాయరుగారు లేచి ఆమెకి నమస్కరించి కూర్చుని కాగితాలిచ్చి ఎక్కడ సంతకాలు చెయ్యాలో చెప్తున్నాడు. మదన్ గౌరవంగా నిలబడి మళ్లీ కూర్చోలేదు.

"కూర్చో మదన్!" అన్నారు వాసుదేవరావు.

"ఫరవాలేదండీ" అన్నాడు మదన్.

"కూర్చోండి" అంది నీరసంగా మాలిని. అతను కొంచెం దూరంగా కూర్చున్నాడు.

"ఇక్కడ" అన్నాడు లాయరు. అలా అంటూనే ఉన్నాడు. ఆమె సంతకాలు పెడుతూనే ఉంది. ఒక్కొక్క సంతకమూ పెడుతోంటే క్రీస్తు సిలువమీద ఒక్కొక్క మేకు దిగగొడుతున్నట్లు ఉంది.

"ఇది ప్రాపర్టీ సెటిల్‌మెంట్- వివరాలు కావాలంటే చెప్తాను."

"అక్కర్లేదు" అంది మాలిని.

"మీ ఇష్టం" అన్నాడు లాయరు. చివరకి తతంగం పూర్తి అయింది. లాయరూ, మదన్ సాక్షి సంతకాలు పెట్టేరు. తమ పెళ్లికి ఈ లాయరు సాక్షుల్లో ఒకడు.

అన్నీ ముగించి మాలిని లేచి లోపలికి వెళ్లింది.

పిల్లలిద్దరూ ఆమెని పెనవేసుకున్నారు.

"కథ చెప్పు" అన్నాడు అరుణ్.

"అవును" అన్నాడు కిరణ్.

ఏం కథ చెప్పాలా అని ఆలోచిస్తూంటే మళ్లీ లోలోపలి కన్నీళ్లు బయటికి వొచ్చే ప్రయత్నం చేశాయి. వాటిని ఆపుకుని కథ చెప్పే ప్రయత్నం చేసింది మాలిని.

పువ్వుల దండలు తయారుచేసే అభాగ్యురాలి కథ అది. ఆమె ఏ దండ తయారుచేసినా అది ఎవరి మెడలో పడుతుందో వాళ్లే ఆమెకి ఏదోరకమైన అన్యాయం చేస్తారు.

పిల్లలకి అది బోధపడలేదు.

కుక్కపిల్లతో ఆడుకోడానికి వెళ్లిపోయారు.

ఖరీదైన ఆ గదిలో, వెలుతురులో, ఒంటరిగా మిగిలిపోయింది మాలిని.

నిట్టూర్చి, ఒక పుస్తకం తీసుకుని చూడసాగింది. డిసినీలాండ్ మీద పెద్ద ఫీచర్ ఉంది అందులో. అది చదవాలని ప్రారంభించింది మాలిని.

Printed and Published by A. Chandraseker Rao at 5-9-88, Public Garden Road, Hyderabad,
for YUVA Publications and Printed at Dolton Press, Public Garden Road, Hyderabad-500 001.
Editor: A. SUDHAKARA RAO